
2 లో..

కొండమల్లేపల్లిలో వరుస చోరీలు కలకలం

జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం




నల్లగొండ
సూర్యాపేట - యాదాద్రి భువనగిరి
మంగళవారం 14 ఏప్రిల్ 2026 పేజీలు : 14

# రెండో రోజూ సాగర్ డ్యామ్ వద్ద కేంద్ర నిపుణుల బృందం

అంతర్గత భద్రతపై ఆకస్మిక తనిఖీ

ప్రధాన డ్యామ్ గ్యాలరీల్లో క్షేత్రస్థాయి తనిఖీలు

లెఫ్ట్ కెనాల్ పరిశీలించిన నిపుణులు

డ్యామ్ పటిష్టతపై అధికారులకు కీలక సూచనలు

2 లో..



నాగార్జున సాగర్,ఏప్రిల్ 13 ప్రజా జ్యోతి

12 లో..

నాగార్జున సాగర్ ప్రాజెక్టు ను కేంద్ర డ్యామ్ సేఫ్టీ ఎక్స్‌పర్ట్ కమిటీ చేపట్టిన పర్యటన రెండో రోజు అత్యంత కీలకంగా సాగింది. కమిటీ చైర్మన్ దేవేంద్ర కుమార్ శర్మ నేతృత్వంలోని నిపుణుల బృందం సోమవారం డ్యామ్ వద్దకు చేరుకుని విస్తృతంగా తనిఖీలు నిర్వహించారు,రెండో రోజు పర్యటనలో భాగంగా నిపుణుల బృందం ప్రధాన డ్యామ్‌లోని గ్యాలరీలను సందర్శించి డ్యామ్ లోతైన అంతర్గత భాగాల్లోకి వెళ్లి గోడల పటిష్టత,నీటి ఊట పరిస్థితిని క్షుణ్ణంగా పరిశీలించారు,



## అంబేద్కర్ అందరివాడు...!

కలిసికట్టుగా జయంతి వేడుకలు చేసుకుందాం..!!

-ఎమ్మెల్యే బి ఎల్ ఆర్

# న్యాయమూర్తులకు ఘనంగా వీడ్కోలు..

న్యాయవ్యవస్థ బలోపేతానికి కృషి ..

న్యాయవాదులతో ఉన్న అనుబంధం మర్చిపోలేనిది..

ఎక్కడ పని చేసినా సత్వర న్యాయం అందే విధంగా కృషి చేస్తా..

ఎం. నాగరాజు జిల్లా ప్రధాన న్యాయమూర్తి

2



## రవాణా చేసే ప్రతి ఒక్కరు హెల్మెట్ ధరించాలి

నార్కట్ పల్లి, ఏప్రిల్ 13 ( ప్రజా జ్యోతి)

: ఎల్లారెడ్డిగూడెం గ్రామంలో 99వ రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా సోమవారం ఎరైవ్ ఎలీవ్ కార్యక్రమం సందర్భంగా మొదటి రోజు రోడ్ సేఫ్టీ



గ్రామసభను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అదనపు ఎస్పి రమేష్ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో డి టి ఆర్ బి సి ఐ అంజయ్య, ట్రాఫిక్ సిఐ మహా లక్ష్మయ్య, నార్కట్పల్లి సీఐ నాగరాజు, ఎంపీడీవో ఉమేష్ కుమార్, తాసిల్దార్ ఎల్ వెంకటేశ్వరరావు, పాల్గొన్నారు.

# కొండమల్లేపల్లిలో వరుస చోరీలు కలకలం



## రెండు ఇళ్లలో తాళాలు పగలగొట్టి బంగారం, నగదు దోపిడి

**కొండమల్లేపల్లి, ఏప్రిల్ 13, (ప్రజా జ్యోతి):**

కొండమల్లేపల్లి గ్రామంలో వరుస చోరీలు చోటుచేసుకోవడం స్థానికంగా ఆందోళనకు గురిచేస్తోంది. సాయి నగర్ కాలనీ మరియు తిరుమల నగర్ ప్రాంతాల్లో రెండు వేర్వేరు ఇళ్లలో దొంగలు చోరీలకు పాల్పడ్డారు. సాయి నగర్ కాలనీలో నివసిస్తున్న కోట్ల కృష్ణయ్య (తండ్రి శ్రీనయ్య), వృత్తి కరెంటు లైన్‌మన్, రెండు రోజుల క్రితం పని నిమిత్తం హైదరాబాద్‌కు వెళ్లి తన ఇంటికి తాళం వేసి వెళ్లారు. ఈరోజు ఉదయం సుమారు 9 గంటలకు తిరిగి వచ్చి చూడగా ఇంటి తలుపు తాళం పగలగొట్టబడినట్లు గుర్తించారు. ఇంటిలోని బీరువాలో దాచిన సుమారు 6.5 తులాల బంగారు ఆభరణాలు గుర్తు తెలియని దొంగలు అపహరించినట్లు తెలిసింది. బాధితుడు పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. అలాగే తిరుమల నగర్‌కు చెందిన కర్రే ఆనంద్ (తండ్రి గాబ్రియల్), వృత్తి ప్రైవేట్ టీచర్, ఏప్రిల్ 9, 2026న తన భార్యతో కలిసి చెన్నైకు వెళ్లి ఇంటికి తాళం వేసి వెళ్లారు. ఈరోజు తెల్లవారుజామున 4 గంటలకు తిరిగి వచ్చి చూడగా ఇంటి మెయిన్ డోర్ తాళం పగలగొట్టబడినట్లు గుర్తించారు. బీరువాలో దాచిన రూ.75 వేల నగదును గుర్తు తెలియని దొంగలు దొంగిలించినట్లు తెలిపారు. ఈ ఘటనపై కూడా పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఇదిలా ఉండగా, గ్రామంలో బైక్ చోరీలు కూడా విపరీతంగా పెరుగుతున్నాయి. పలు కాలనీల్లో రాత్రి వేళల్లో పార్క్ చేసిన ద్విచక్ర వాహనాలు మాయం అవుతున్నాయి. అయినప్పటికీ పోలీసులు తగిన చర్యలు తీసుకోవడంలో విఫలమవుతున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఈ వరుస చోరీలతో గ్రామస్తులు భయాందోళనలకు గురవుతున్నారు. రాత్రి పహారా పెంచాలని, పోలీసు నిఘా బలోపేతం చేయాలని స్థానికులు కోరుతున్నారు.

# న్యాయమూర్తులకు ఘనంగా వీడ్కోలు..

## న్యాయవ్యవస్థ బలోపేతానికి కృషి ..

## న్యాయవాదులతో ఉన్న అనుబంధం మర్చిపోలేనిది..

## ఎక్కడ పని చేసినా సత్వర న్యాయం అందే విధంగా కృషి చేస్తా..

## ఎం. నాగరాజు జిల్లా ప్రధాన న్యాయమూర్తి





**నల్గొండ ఏప్రిల్ 13**

(ప్రజా జ్యోతి): ఉమ్మడి నల్లగొండ జిల్లాలో న్యాయమూర్తిగా వివిధ హోదాలలో పనిచేసేందుకు లభించిన అవకాశం అమూల్యమైనదని నల్లగొండ జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎం.నాగరాజు అన్నారు. సోమవారం నల్లగొండ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నల్లగొండ జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎం.నాగరాజు వికారాబాద్ జిల్లా ప్రధాన న్యాయమూర్తిగా, మరియు నల్లగొండ జిల్లా మొదటి అదనపు జిల్లా న్యాయమూర్తి జి.సంపూర్ణ ఆనంద్ రంగారెడ్డి జిల్లా కోర్టుకు చైర్మన్, ల్యాండ్ రిఫార్మ్స్ అప్పిలేట్ ట్రిబ్యునల్‌గా, అలాగే రెండవ అదనపు జిల్లా అండ్ సెషన్స్ జడ్జి కోర్టు మరియు అదనపు సెషన్స్ జడ్జి కోర్టుకు బదిలీపై వెళ్తున్న సందర్భంగా ఘనంగా వీడ్కోలు పలకడం జరిగింది. ఈ వీడుకోలు సమావేశానికి బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఏ.సతీష్ కుమార్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎం.నాగరాజు మాట్లాడుతూ.. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో వివిధ హోదాలలో న్యాయమూర్తిగా సుదీర్ఘకాలం పనిచేసి వృత్తిరీత్యా బదిలీపై వెళ్లడం అనేది సహజమైన ప్రక్రియలో భాగమైనప్పటికీ, బదిలీపై వెళ్తున్న సందర్భంలో న్యాయవాదులు బాధను వ్యక్తం చేయడం మేము కూడా సహజంగా బాధపడే విషయం అన్నారు. ఉమ్మడి నల్లగొండ జిల్లా న్యాయవాదులతో ఉన్న అనుబంధం మర్చిపోలేనిది అన్నారు. ఈ జిల్లా న్యాయవాదులను చూసి నేను చాలా నేర్చుకోవడం జరిగిందన్నారు. ఈ జిల్లాతో కుటుంబ సభ్యుల మధ్య ఉన్న బాంధవ్యం లాగా నాకు అనుబంధం ఉందన్నారు. న్యాయవాదులు ఆశించిన విధంగానే ఎక్కడ పని చేసినా సత్వర న్యాయం అందే విధంగా కృషి చేస్తానన్నారు. మానవతా దృక్పథం ఉన్నచోట న్యాయం,ధర్మం నిలబడుతుందన్నారు. న్యాయం,ధర్మం పట్ల అంకితభావంతో ప్రతి ఒక్కరం పనిచేయాలన్నారు. ఉన్నతాధికారుల మరియు న్యాయవాదుల సహకారంతో నల్లగొండ జిల్లా కేంద్రంలో నూతన బిల్డింగ్, ఇన్ఫ్రాస్ట్రక్చర్ తీసుక రావడం లో శక్తి వంచన లేకుండా పని చేశానన్నారు. లోక్ అదాలత్ లో కూడా నల్లగొండ జిల్లాకు మంచి స్థానం రావడంలో అధికారులు న్యాయవాదులు అందించిన సహకారం ప్రశంసనీయమన్నారు. ఎక్కడ పనిచేసినా న్యాయ వ్యవస్థ బలోపేతానికి కృషి చేస్తానన్నారు. జిల్లా మొదటి అదనపు న్యాయమూర్తి జీ సంపూర్ణ ఆనంద్ మాట్లాడుతూ.. బార్ అండ్ బెంచ్ రిలేషన్స్ కొనసాగించడంలో న్యాయవాదులు అందించిన సహకారంతోనే ఇక్కడ సుదీర్ఘకాలం పని చేయగలిగామని వారు అన్నారు. న్యాయాన్ని,ధర్మాన్ని కాపాడడంలో ఎవరి వంతుగా వాళ్లు పనిచేసినప్పుడే న్యాయవ్యవస్థ పై నమ్మకం ఏర్పడుతున్నారు. సీనియర్ న్యాయవాదులు మాట్లాడుతూ.. జిల్లా న్యాయవ్యవస్థ అభివృద్ధికి ఇద్దరు న్యాయమూర్తులు చేసిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. అనంతరం న్యాయవాదులు శాలువాలతో పూల బొకేలతో బదిలీపై వెళ్తున్న న్యాయమూర్తులను ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి బచ్చనబోయిన అశోక్ కుమార్, సీనియర్ న్యాయవాదులు రామచందర్ రావు, మునగాల నారాయణరావు, నూకల నరసింహారెడ్డి, అమరేందర్ రెడ్డి, జి.జవహర్ లాల్, మేడ మోహన్ రెడ్డి, మరియు బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు పజ్జూరి స్వామి గౌడ్, నూకల సంధ్యారాణి, సహాయ కార్యదర్శి సూరేపల్లి అమరావతి, కోశాధికారి ఎండి ఫిరోజ్, గేమ్స్ సెక్రటరీ నారబోయిన ప్రసన్నకుమార్, సభ్యులు గుర్రం వెంకట్ రెడ్డి, పులిజాల కార్తీక్, రామకృష్ణ, సుమశ్రీ, నాంపల్లి భాగ్యమ్మ, పందుల సైదులు, దువ్వ గీత, ఎం.ప్రగతి, కే ఎన్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ అందరివాడు...!

## కలిసికట్టుగా జయంతి వేడుకలు చేసుకుందాం..!!

### -ఎమ్మెల్యే బి ఎల్ ఆర్

**మిర్యాలగూడ, ఏప్రిల్ 13,( ప్రజాజ్యోతి ):**

అంబేద్కర్ ఏ ఒక్క వర్గానికో చెందిన వాడు కాదని, అందరివాడు అని జయంతి వేడుకలను ఘనంగా జరుపుకునేందుకు అందరూ కలిసి రావాలని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ కోరారు. ఎస్సీ, ఎస్టీ,బీసీ కుల సంఘాలతో కలిసి క్యాంపు కార్యాలయంలో సమీక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏప్రిల్ 14 అంబేద్కర్ జయంతిని ఘనంగా నిర్వహించుకునేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. ఈ వేడుకల్లో నల్లగొండ ఎంపీ కుందూరు రఘువీర్ రెడ్డి, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం, ప్రభుత్వ విప్,ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ లు ముఖ్య అతిథులుగా పాల్గొననున్నట్లు తెలిపారు. భారత రాజ్యాంగ నిర్మాణంలో విశేష కృషి చేసిన అంబేద్కర్ చలువతో నేడు అన్ని వర్గాలు రాజ్యాంగ ఫలాలు పొందుతున్నాయి అన్నారు. అంబేద్కర్ స్ఫూర్తితో మిర్యాలగూడ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసేందుకు కుల మత వర్గ భేదాలు లేకుండా అందరూ తమ వంతు సహాయ సహకారాలు అందించాలని కోరారు. జిల్లాలోని పేరు మోగేలా మిర్యాలగూడలో అంబేద్కర్ జయంతి వేడుకలను అత్యంత ఘనంగా నిర్వహించేందుకు అందరూ సమిష్టిగా కృషి చేయాలని కోరారు. దీనికి అన్ని కుల సంఘాల నాయకులు సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ ఎస్టీ బీసీ సంఘాల నాయకులు, ప్రజా ప్రతినిధులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# రవాణా చేసే ప్రతి ఒక్కరికి హెల్మెట్ అవసరం



**ఆలేరు ఏప్రిల్ 13 ప్రజా జ్యోతి**

రవాణా చేసే ప్రతి ఒక్కరు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని సర్పంచ్ కంతి మధు అన్నారు. సోమవారం యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం షారాజీపేట గ్రామపంచాయతీ ముందు ఏర్పాటుచేసిన అవగాహన కార్యక్రమం నిర్వహించి సందర్భంగా మాట్లాడుతూ లైసెన్సు లేని వారిని రవాణా చేయకూడదని తెలిపారు. హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని శిక్షణ పొందిన డ్రైవర్లు మాత్రమే రవాణా చేయాలన్నారు. జీబ్రా లైన్లో ట్రాఫిక్ లైట్స్ రోడ్ కి ఎడమ వైపు వెళ్లాలి అన్నారు. యువతకు డ్రైవింగ్ చేసేటప్పుడు ఎలాంటి హాని కలవకూడదని రవాణా సంబంధించిన చాలామంది మాటలు చెప్పి యువతకి స్ఫూర్తిని కల్పించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ శ్రీధర్, పంచాయతీ కార్యదర్శి స్వప్న, వి బి కే భాగ్యలక్ష్మి, ఏఎన్ఎం అనుజ, ఆశా వర్కర్ సరిత వార్డు సభ్యులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదాల నివారణ కోసం ప్రజలను చైతన్యం చేస్తున్నాం




**అనంతగిరి ఏప్రిల్ 13 (ప్రజాజ్యోతి):**

మండలంలోని పలు గ్రామాలలో రోడ్డు భద్రత అవగాహన సదస్సులు అధికారులతో గ్రామ ప్రజలతో అవగాహన కల్పించామని అనంతగిరి ఎస్సై నవీన్ కుమార్ తెలిపారు. జాగ్రత్తగా వాహనాలు నడుపుతామని, హెల్మెట్ లేకుండా వాహనం నడపమని గ్రామాలలో తీర్మానాలు చేసిన రోడ్డు భద్రత కమిటీలు. గ్రామసభల్లో పాల్గొన్న రెవెన్యూ, పోలీస్ అధికారులు, అంగన్వాడీ లు, అషా వర్కర్స్, గ్రమపరిపాలన అధికారులు హాజరైనారు. మండల పరిధిలోని అన్ని గ్రామాలలో పోలీసుల, గ్రామ పరిపాలన అధికారుల ఆధ్వర్యంలో గ్రామ సభలు నిర్వహించడం జరిగింది. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ కార్యక్రమంలో భాగంగా అనంతగిరి పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న అన్ని గ్రామాలలో పోలీస్, రెవెన్యూ, ఆర్ అండ్ బి, గ్రామ పాలన అధికారుల సమన్వయంతో అరైవ్ ఆలైవ్ రోడ్డు భద్రత అవగాహన ప్రజా చైతన్య సదస్సును నిర్వహించాము. ప్రతి గ్రామంలో గ్రామ పాలన అధికారులు, గ్రామ ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు, మహిళలు, గ్రామానికి చెందిన పదవీ విరమణ పొందిన ప్రభుత్వ ఉద్యోగులతో కలిపి గ్రామీణ రోడ్డు భద్రత కమిటీలను ఏర్పాటు చేశాము. గ్రామ రోడ్డు భద్రత కమిటీల ద్వారా రోడ్డు భద్రతా నియమాలు, ప్రయాణ సమయంలో వాహనదారులు తీసుకోవాల్సిన జాగ్రత్తల పట్ల ప్రజలను చైతన్యవంతం చేయడం జరుగుతుంది. గ్రామాలలోకి వచ్చి పోయే మార్గాలలో ప్రమాదకరంగా ఉన్న రోడ్డు ప్రాంతం గుర్తించి లోపాలను సవరించడానికి రోడ్డు భద్రతా కమిటీలు ప్రణాళిక చేసుకోవడం జరిగింది. రోడ్డు ప్రమాదాలను నివారించాలంటే రోడ్డు నియమ నిబంధనల పట్ల వాహనం నడిపేటప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తల పట్ల అవగాహన కలిగి ఉండడమే ప్రధాన మార్గమని అధికారులు తెలిపినారు. ప్రతి ప్రయాణం సురక్షిత గమ్యం చేరడమే పోలీస్ శాఖ లక్ష్యమని రోడ్డు ప్రమాదాలు సంభవించి ఏ ఒక్కరూ మరణించకూడదు అనేది అరైవ్ అలైవ్ ముఖ్య ఉద్దేశం అన్నారు.

# ఇంటర్ ఫలితాల్లో చరిత్ర సృష్టించిన సాత్విక్

**ఆలేరు ఏప్రిల్ 13 ప్రజా జ్యోతి**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలంలోని శర్బనాపురం గ్రామానికి చెందిన సీనియర్ పాత్రికేయులు సిరిగిరి స్వామి కుమారుడు సిరిగిరి సాత్విక్ ఆదివారం విడుదలైన ఇంటర్ ఫలితాలలో చరిత్ర సృష్టించాడు. ఇంటర్ మొదటి సంవత్సరం 470 మార్కులకు గాను 462 మార్కులు సాధించాడు. మొదటినుండి చదువులో చురుకుగా ఉండే సాత్విక్ కు ఐదో తరగతి లో మోత్కూరులోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో సీటు వచ్చింది అక్కడ ఐదు నుండి పదవ తరగతి వరకు శ్రద్ధతో చదువుతూ పాఠశాలలో అన్ని తరగతుల్లో మొదటి స్థానంలో ఉత్తీర్ణత సాధించాడు. ఇంటర్ నల్గొండలోని మహాత్మ జ్యోతిరావు పూలే బిసి గురుకుల కళాశాలలో చేరి ఎంపీసీ ప్రథమ సంవత్సరంలో 470 /462 మార్కులు సాధించాడు. సిరిగిరి సాత్విక్ మాట్లాడుతూ మారుమూల పల్లెటూర్లో పుట్టినప్పటికీ రాజ్యాంగం అందించిన సౌకర్యాలు వినియోగించుకుని అచ్యుత ఫలితాలు సాధించానని భవిష్యత్తులో సివిల్స్ కు ఎంపిక కావాలనే తమ లక్ష్యమని తెలిపారు




# మనువాదుల నుండి భారత రాజ్యాంగాన్ని రక్షించుకుందాం

**సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు యండి జహంగీర్**

**ఆలేరు ఏప్రిల్ 13 ప్రజా జ్యోతి**

మనువాదుల నుండి భారత రాజ్యాంగాన్ని రక్షించుకోవడం పోరాటాలకు సిద్ధం కావాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎండి జహంగీర్ ప్రజలకు పిలుపునిచ్చారు. సోమవారం యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు సిపిఎం పట్టణ, మండల కమిటీల ఆధ్వర్యంలో స్థానిక్ాచీ గార్డెన్ లో భారత రాజ్యాంగ పరిరక్షణ సవాళ్లుఅనే అంశంపై పట్టణ కార్యదర్శి ఇక్బాల్ అధ్యక్షతన సెమినార్ జరిగినది.?ఈ సెమినార్ కి ముఖ్య అతిథిగా హాజరైన యండి జహంగీర్ మాట్లాడుతూ ప్రభుత్వ రంగ సంస్థలను (గూఖం) కారుచౌకగా కార్పొరేట్లకు కట్టబెట్టడం వల్ల దళిత, గిరిజన, బలహీన వర్గాలకు రాజ్యాంగబద్ధంగా లభించాల్సిన రిజర్వేషన్లు కనుమరుగవుతున్నాయని హెచ్చరించారు. బ్యాక్ లాగ్ పోస్టుల భర్తీ చేయకపోవడం పీడిత వర్గాలకు చేస్తున్న ద్రోహమని పేర్కొన్నారు. 79 ఏళ్ల స్వతంత్ర భారతంలో నేటికీ కుల వివక్ష, అంటరానితనం వంటి రుగ్మతలు కొనసాగడం సిగ్గుచేటని అన్నారు. దళితులు, మహిళలు, మైనారిటీలపై దాడులు పెరగడం వెనుక మతోన్మాద శక్తుల ప్రోద్బలం ఉందని, రాజ్యాంగ స్ఫూర్తిని రక్షించుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని పిలుపునిచ్చారు. భారత రాజ్యాంగాన్ని రద్దుచేసి మనస్మృతి తీసుకువచ్చి మళ్లీ బ్రాహ్మణీయ అగ్రకుల ఆధిపత్య రాజ్య స్థాపన కోసం కేంద్ర ప్రభుత్వం కుట్ర చేస్తుందని దానికి వ్యతిరేకంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. భారత రాజ్యాంగం పీఠికలో సామ్యవాద, లౌకిక అనే పదాలను తొలగించాలని సాక్షాత్తు దేశ రక్షణ మంత్రి రాజ్నాథ్ సింగ్ ప్రకటించడం వారి మతోన్మాద భావజాలానికి నిదర్శనం అన్నారు. రాజ్యం సర్వ మతాల సమానత్వంతో సాగాలని, కుల ,మత ప్రాంతాల కతీతంగా పనిచేయాలని రాజ్యాంగం స్ఫూర్తికి తిలోదకాలు ఇస్తూ ఆప్రజాస్వామిక పాలన కొనసాగిస్తున్నారని ప్రజలు ఐక్యతతో పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. కుల, మత వైషమ్యాలను పక్కన పెట్టి సామాజిక న్యాయం కోసం ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు. భారత రాజ్యాంగం పరిరక్షణ ద్వారానే సామాజిక న్యాయం సాధ్యం అవుతుందన్నారు.?ఈ సెమినార్లో సిపిఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ జిల్లా కార్యదర్శి రాచకొండ జనార్ధన్




సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కల్లూరి మల్లేశం మండల కార్యదర్శి ధూపటి వెంకటేష్ సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు మోరిగాడి రమేష్ కాంగ్రెస్ దళిత సంఘం నాయకులు శిఖరం శ్రీనివాసులు న్యూ డెమోక్రసీ నాయకులు గడ్డం నాగరాజు ఇక్కిరి శ్రీనివాస్ సుధగాని సత్య రాజయ్య నల్ల మాస తులసయ్య పిక్క గణేష్ ఘనగాని మల్లేష్ బొప్పిడి యాదగిరి చేన్న రాజేష్ సంఘీ రాజు మధ్యబోయిన ఉప్పలయ్య చౌడబోయిన యాదగిరి ఎండి మతిన్ ఎండి ఖలీల్ ఎండి అఖిల్ ఎండి బద్రుద్దీన్ ఎండి అప్సర్ కే రాములు బర్ల సిద్దులు పిఎన్ఎం కళాకారులు శివ జర్నలిస్టులు మాధవరెడ్డి దాసి శంకర్ కుమారస్వామి పోతుగంటి సంపత్ కూళ్ల సిద్దులు బండ మధు భాను ప్రసాద్ బండ మహేందర్ మల్లేశం పాల్గొన్నారు.

# కోదాడ లో ఘనంగా యూటీఎఫ్ ఆవిర్భావ దినోత్సవం

**విద్యారంగ సమస్యల పై టీఎస్ యూటీఎఫ్ రాజీలేని పోరాటం**

**కోదాడ టౌన్, ఏప్రిల్ 13 (ప్రజా జ్యోతి):**

ప్రభుత్వ విద్యారంగ పరి రక్షణ కు యూటీఎఫ్ నిరంతర పోరాటం... జిల్లా కార్యదర్శులు నాగేశ్వరావు, పాండు రంగా చారి... విద్యారంగ సమస్యల పై టీఎస్ యూటీఎఫ్ రాజీలేని పోరాటం చేస్తుందని టీఎస్ యూటీఎఫ్ జిల్లా కార్యదర్శులు ఎన్ నాగేశ్వరరావు, పి పాండు రంగా చారి లు అన్నారు. సోమ వారం కోదాడ బాలుర ఉన్నత పాఠశాల ఆవరణ లో టి ఎస్ యూటీఎఫ్ ఆవిర్భావ దినోత్సవం నిర్వహించి మాట్లాడారు. యూటీఎఫ్ ఆవిర్భావం నుండి నేటి వరకు విద్యారంగ, ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తుందన్నారు. ప్రభుత్వ విద్యారంగ పరి రక్షణ కు యూటీఎఫ్ సభ్యులు పోరాటాలకు సిద్ధం కావాలన్నారు. ఈ సందర్భంగా అనంత గిరి ఎంఇఓ తల్లాడ శ్రీనివాసరావు, చిలుకూరు ఎంఇఓ నరసింహా రెడ్డి లు యూటీఎఫ్ చేస్తున్న పోరాటాలను అభినందించారు. జిల్లా కోశాధికారి సీనియర్ నాయకులు టి. ఏ జనార్ధన్ పతకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా కార్యదర్శి జ్యోతి, సీనియర్ నాయకులు చందా శ్రీనివాసరావు, సనత్ కుమార్, పిడతల శ్రీని వాస్, డర్రా ఉపేందర్, రామారావు, లక్ష్మీ నారాయణ,శ్రీదేవి ,కోదాడ డివిజన్ బాధ్యులు మండవ ఉపేందర్, సత్తార్, బాబు, విక్రమ్ రెడ్డి, శ్రీపాల్ రెడ్డి, బాల రాజు, శ్రీని వాస్ చారి, శ్రీ రంగా రాజు, సైది రెడ్డి, నందా, కిషోర్, బుల్లయ్య, కే శ్రీను ఉన్నారు.



# రేపు జరగబోయే అంబేద్కర్ 135 వ జయంతి జ్ఞాన దినం సందర్భంగా మహా ర్యాలీని విజయవంతం చేయాలి



నార్కట్ పల్లి, ఏప్రిల్ 13, ( ప్రజా జ్యోతి ): నార్కట్ పల్లి పట్టణ కేంద్రంలో మునుగోడు చౌరస్తా నుండి అమ్మనబోలు చౌరస్తా వరకు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా ప్రపంచ జ్ఞాన దినం సందర్భంగా మండలంలోని అన్ని గ్రామాల నుండి యువకులు, మేధావులు,విద్యార్థులు, బహుజన వర్గాల నాయకులు,ఎమ్మార్పీఎస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున ప్రతి గ్రామం నుండి పెద్ద ఎత్తున తరలివచ్చి మహా ర్యాలీ కార్యక్రమాన్ని విజయవంతం చేసి ప్రపంచ మేధావి అయిన భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గురించి భవిష్యత్తు తరాల వ్యక్తులకు అంబేద్కర్ భావజాలాన్ని వ్యాపింప చేసి ప్రపంచానికి జ్ఞాన సంపద అందించాలని దళిత సంఘాల నాయకులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో దళిత సంఘాల సీనియర్ నాయకులు లింగాల యాదయ్య, భీమ్ ఆర్మీ జిల్లా కోఆర్డినేటర్ వడ్డేపల్లి నాగరాజు, డివైఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు చింత లక్ష్మణ్, యువజన నాయకులు, బాకీ అర్జున్ తదితరులు పాల్గొన్నారు.

# అరైవ్ అలైవ్ క్యాంపెయిన్ ప్రారంభం -- గ్రామాల్లో రోడ్డు భద్రతపై అవగాహన




**ఆత్మకూర్ ఎం ఏప్రిల్ 13 (ప్రజా జ్యోతి) :**

ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళికలో భాగంగా ఆత్మకూరు మండల వ్యాప్తంగా నిర్వహిస్తున్న "అరైవ్ అలైవ్" క్యాంపెయిన్-2026 ఆరు రోజుల కార్యక్రమంలో మొదటి రోజు కార్యక్రమాలు అన్ని గ్రామాల్లో విజయవంతంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమం సందర్భంగా ప్రతి గ్రామంలో 8 నుంచి 9 మంది సభ్యులతో కమిటీని ఏర్పాటు చేసి, వారి సహకారంతో గ్రామ సభలు నిర్వహించారు. గ్రామస్థులందరిని భాగస్వామ్యం చేస్తూ స్థానిక ఎస్సై లక్ష్మీనారాయణ రోడ్డు భద్రతపై అవగాహన కల్పించారు. 2అలాగే గ్రామ ప్రజలతో కలిసి రోడ్డు భద్రత ప్రతిజ్ఞ చేయించడంతో పాటు, ట్రాఫిక్ నియమాలు, నిబంధనల ప్రాముఖ్యతను వివరించారు. ఈ కార్యక్రమం ద్వారా రోడ్డు ప్రమాదాల నివారణపై ప్రజల్లో చైతన్యం పెంచడమే లక్ష్యంనీ తెలిపారు.

# గ్రామ స్థాయిలో రోడ్ సేఫ్టీకి బలమైన అడుగులు

**భూదాన్ పోచంపల్లి, ఏప్రిల్ 13 (ప్రజాజ్యోతి)**

ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక"లో భాగంగా 99 రోజుల కార్యాచరణలో "అరైవ్ అలైవ్" రోడ్ సేఫ్టీ కార్యక్రమం 13-04-2026 నుండి 18-04-2026 వరకు నిర్వహించబడుతుంది. ఈ సందర్భంగా సిఐ రాములు, ఎస్ఐ కె. భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ, ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని, హెల్మెట్, సీట్ బెల్ట్ వినియోగాన్ని అలవాటు చేసుకోవాలని, మద్యం సేవించి వాహనం నడపకూడదని సూచించారు. రోడ్డు భద్రతపై ప్రతి పౌరుడు బాధ్యతగా వ్యవహరించాలని పిలుపునిచ్చారు.



గ్రామ స్థాయిలో రోడ్ సేఫ్టీ కమిటీని ఏర్పాటు చేసి, 8-9 మంది సభ్యులతో (3 మహిళలు సహా) ప్రమాణం చేయించారు. రోడ్లలో గుంతలు పూడ్చడం, పాడుబడిన బావులు మూయడం, వీధి లైట్లు సరిచేయడం, చెట్లు..పొదలు తొలగించడం వంటి చర్యలు చేపట్టారు. ఇతర శాఖల సహకారంతో వాట్సాప్ గ్రూపుల ద్వారా అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు.

# రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత...

**హాలియా,ఏప్రిల్13(ప్రజా జ్యోతి)**

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా హాలియా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో రెవిన్యూ రవాణా శాఖల సమన్వయంతో మండల పరిధిలోని కొత్తపల్లి రైతు వేదికలో అరైవ్ అలైవ్ రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అనుముల మండల తాహాసిల్దార్ బి.రామచందర్ రావు జాతీయ రహదారి ఏఈ సుష్మ ఎస్ ఐ సాయి ప్రశాంత్ లు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని నిబంధనలు పాటిస్తేనే ప్రాణాలు కాపాడుకోవచ్చు అన్నారు.తల్లిదండ్రులు మైనర్లకు వాహనాలు ఇవ్వకూడదని, మద్యం తాగి వాహనాలు నడపొద్దని సూచించారు.రాంగ్ రూట్ లో వాహనాలు నడపడం అధిక వేగం ట్రిపుల్ రైడింగ్ వంటి చర్యలు ఎంతో ప్రమాదకరమైనవన్నారు.అలాంటి తప్పిదాలకు పాల్పడితే డ్రైవింగ్ లైసెన్స్ రద్దు కావడంతో పాటు జైలు శిక్ష పడే అవకాశం ఉంటుందని హెచ్చరించారు.ఇంటి నుంచి బయటకి వెళ్లినవారు తిరిగి క్షేమంగా ఇంటికి చేరుకోవాలన్నారు.కార్యక్రమంలో సర్పంచ్ అలుగుల బ్రహ్మానంద రెడ్డి,ప్రధానోపాధ్యాయులు.గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఆక్రమిత ఇళ్లపై 'హైడ్రా' ముప్పు

**రాజకీయ నాయకుల మాట నమ్మి నిలువునా మునగకండి**

**కోదాడ పెద్ద చెరువు, వాగులు, (**

**పభుత్వ భూములే లక్ష్యంగా ఆక్రమణలు**

**తప్పుడు అనుమతులతో సామాన్యులకు కుచ్చుటోపీ**

**రేపు కూల్చివేతలు మొదలైతే ఏ రాజకీయ నాయకుడూ రారు**

**అధికారుల నిర్లక్ష్యంపై సామాజిక కార్యకర్త కుదరవల్లి బసవయ్య ఆరోపణ**

**కోదాడ, టౌన్, ఏప్రిల్ 13 (ప్రజా జ్యోతి)**

కోదాడ పట్టణ మరియు పరిసర ప్రాంతాల్లో ప్రభుత్వ భూములు, జల వనరుల ఆక్రమణలు పతాక స్థాయికి చేరాయి. పెద్ద చెరువు, ఎర్రగుంట వంటి జలవనరులతో పాటు వాగులు, వంకలు, చివరకు ప్రభుత్వ రోడ్లను కూడా వదలకుండా ఆక్రమణదారులు పాగా వేస్తున్నారు. ఈ అక్రమ దందాకు కొన్ని రాజకీయ పార్టీలు వెన్నుదన్నుగా నిలుస్తుండటం, వారి మాటలు నమ్మిన పేద ప్రజలు తమ జీవితకాల సంపాదనను అక్రమ కట్టడాలపై వెచ్చించి భవిష్యత్తులో రోడ్డున పడే ప్రమాదం పొంచి ఉందని సామాజిక కార్యకర్త కుదరవల్లి బసవయ్య ఆందోళన వ్యక్తం చేశారు.?నకిలీ అనుమతుల మాయాజాలం ?ఆక్రమిత స్థలాల్లో వెలుస్తున్న నిర్మాణాలకు స్థానిక సంస్థలు వంత పాడుతున్నాయని ఆయన విమర్శించారు. నిబంధనలకు విరుద్ధంగా దొంగ పర్మిషన్లు ఇవ్వడం, పన్నులు వసూలు చేయడం, మంచినీరు, విద్యుత్ వంటి కనెక్షన్లు కల్పించడం ద్వారా ఆ భూములకు చట్టబద్ధత ఉందనే భ్రమను ప్రజల్లో కల్పిస్తున్నారు. కానీ, ఈ సౌకర్యాలేవీ ఆక్రమణను క్రమబద్ధీకరించవని, చట్టం ముందు ఇవి నిలవవని ఆయన స్పష్టం చేశారు.

**ఎన్జీటీ, హైడ్రా కొరడా తప్పదు!**

హైదరాబాద్‌లో ఇటీవల జరిగిన కూల్చివేతలను ఉదాహరణగా



చూపుతూ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన 'హైడ్రా' వంటి ప్రత్యేక సంస్థలు, కేంద్ర ప్రభుత్వ 'గ్రీన్ ట్రిబ్యునల్, సుమోటోగా విచారణ చేపడితే పరిస్థితి దారుణంగా ఉంటుందని హెచ్చరించారు. "నిన్న మొన్న హైదరాబాద్‌లో బడా లాయర్లు, రియల్ ఎస్టేట్ వ్యాపారుల అపార్ట్మెంట్లను కూల్చివేసేటప్పుడు కనీసం సామాన్లు సర్దుకోవడానికి కూడా సమయం ఇవ్వలేదు. గ్రీన్ ట్రిబ్యునల్ తీర్పు ఇస్తే ఏ రాజకీయ నాయకుడూ కాపాడలేదు" అని బసవయ్య పేర్కొన్నారు.?ప్రభుత్వ భూములను కాపాడాల్సిన బాధ్యత కలిగిన అధికారులు, రాజకీయ నాయకులకు తలొగ్గి సామాన్యులను బలి చేస్తున్నారని మండిపడ్డారు. ప్రజలను చైతన్యపరచాల్సింది పోయి, అక్రమాలకు సహకరిస్తున్న అధికారుల నుండే బాధితులకు నష్టపరిహారం రికవరీ చేయాలని ఆయన డిమాండ్ చేశారు.?రాజకీయ నాయకుల మాటలు నమ్మి చెరువులు, కుంటలు, ప్రభుత్వ స్థలాల్లో ఇళ్లు కట్టుకుని భవిష్యత్తులో భంగపడవద్దని, ఇప్పుడే ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి చట్టబద్ధమైన 'ఇందిరమ్మ ఇళ్లు' పొందడం శ్రేయస్కరమని హితవు పలికారు. గ్రీన్ ట్రిబ్యునల్ వెబ్ సైట్‌లో ఉన్న వివరాలను గమనించి, ఆక్రమణల విషయంలో అప్రమత్తంగా ఉండాలని కోరారు.





# కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

## ఎమ్మెల్యే మందుల సామేలు

ఏప్రియల్ 13 అడ్డగూడూరు (ప్రజా జ్యోతి)

రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే మందుల సామేలు అన్నారు. సోమవారం మండల పరిధిలోని చిర్ర గూడూరు గ్రామంలో పిఏసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు దాన్యం దళారులకు విక్రయించకుండా కొనుగోలు కేంద్రంలోని సద్వినియోగం చేసుకోవాలన్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా నిర్వాహకులు అన్ని ఏర్పాట్లు చేయాలని సూచించారు అనంతరం ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా రోడ్డు భద్రత వారోత్సవాల సందర్భంగా రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ప్రతి ఒక్కరు రోడ్డుపై వెళ్లేటప్పుడు తగు జాగ్రత్తలు తీసుకోవాలని అడ్డగూడూరు ఎస్సై వెంకట్ రెడ్డి ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో మోత్కూర్ మార్కెట్ చైర్మన్ నూనె ముంతల విమల వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జోజి చిర్రగూడూరు గ్రామ సర్పంచ్ పాండురంగ చారి, సీఈఓ వెంకటేశ్వర్లు చైర్మన్ కొప్పుల నిరంజన్ రెడ్డి,మార్కెట్ కమిటీ డైరెక్టర్లు బాలెంల విద్యాసాగర్, చిత్తలూరి సోమన్న ఉప సర్పంచ్ శీల లింగమల్లు,




కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యుడు మందుల సోమయ్య పలు గ్రామాల సర్పంచులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.



# పాఠశాలలో అంబేద్కర్ జయంతి వేడుకల సందడి



భూదాన్ పోచంపల్లి, ఏప్రిల్ 13 (ప్రజాజ్యోతి)

మున్సిపాలిటీలోని ముక్తాపూర్ ప్రాథమికోన్నత పాఠశాలలో బస్ స్టాప్ గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో అంబేద్కర్ ముందస్తు జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ చిత్ర పటానికి పువ్వుల మాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. విద్యార్థులకు ఫలాహారాలు, మిఠాయిలు పంపిణీ చేశారు. హెడ్‌మాస్టర్ పంతులు మధుబాబు మాట్లాడుతూ అంబేద్కర్‌ను ఆదర్శంగా తీసుకుని విద్యార్థులు ఉన్నత విద్య సాధించాలని సూచించారు. అంబేద్కర్ కృషితో భారత రాజ్యాంగం ప్రపంచంలోనే అతిపెద్దదిగా నిలిచిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పద్మ, సంగీత, రేణుక, విద్యార్థులు, బస్ స్టాప్ గణేష్ సభ్యులు పాల్గొన్నారు.

# ఈ నెల 18, 19 తేదీలలో రామన్నపేటలో... వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా 3 వ మహాసభలను జయప్రదం చేయాలి

రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొండమడుగు నరసింహ పిలుపు

సంస్థాన్ నారాయణపురం,

ఏప్రిల్ 13, ( ప్రజాజ్యోతి ) : యాదాద్రి భువనగిరి జిల్లా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా మూడవ మహాసభలను ఈ నెల 18, 19 తేదీలలో రామన్నపేటలో నిర్వహిస్తున్నట్లు ఆ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొండమడుగు నరసింహ అన్నారు. సోమవారం సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల కమిటీ సమావేశం జరిగింది. వీర తెలంగాణ సాయుధ పోరాటాల గడ్డ రామన్నపేటలో నిర్వహిస్తున్న ఈ మహాసభలను జయప్రదం చేయాలని కోరారు. దేశవ్యాప్తంగా భూమిలేని నిరుపేదల కోసం దున్నేవాడికి భూమి కావాలనే నినాదంతో నాడు సిపిఎం ఆధ్వర్యంలో వ్యవసాయ రంగ కార్మికులు సమరశీల పోరాటాలు చేశారన్నారు. కూలీల కోసమే దున్నేవాడికి భూమి కావాలనే పోరాటాలు జరిగాయన్నారు. వేలాది ఎకరాల భూములను నాడు పేదలకు పంచిన చరిత్ర కమ్యూనిస్టులకు దక్కిందని వివరించారు. రాచకొండ ప్రాంతంలో భూమిలో భూమి దున్నుకుంటున్న పేదలందరికీ పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. పేదల కోసమే 2005లో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని తేవడానికి కమ్యూనిస్టులు విశేష కృషి చేశారన్నారు. రామన్నపేట లో జరిగే వ్యవసాయ కార్మిక సంఘం



మహాసభలను జయప్రదం చేయడానికి కూలీలు వ్యవసాయ కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొనాలని కోరారు. చింతకాయల నరసింహ అధ్యక్షతన జరిగిన సమావేశంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యుడు గుంటూజి శ్రీనివాసచారి, రైతు సంఘం నాయకులు దోనూరు నర్సిరెడ్డి, దూడ యాదిరెడ్డి, కుక్కల అంజయ్య, కొమ్ము మల్లేశం, సిరిపంగి రామచంద్రం తదితరులు పాల్గొన్నారు.

# డిగ్రీ అడ్మిషన్ల కొరకు దరఖాస్తుల ఆహ్వానం

సూర్యాపేట జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 13(ప్రజాజ్యోతి):సూర్యాపేట జిల్లా కేంద్రం సమీపంలోని బాలెంలలో గల తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాలలో 2026-27 విద్యా సంవత్సరానికి అడ్మిషన్స్ కొరకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ఆ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఐ.నీల సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.తమ కళాశాలలో బీఏ(హిస్టరీ, ఎకనామిక్స్, పొలిటికల్ సైన్స్), బీకాం (కంప్యూటర్ అప్లికేషన్స్),బీకాం(జనరల్), బీఎస్సీ( మ్యాథ్స్,ఫిజిక్స్, కెమిస్ట్రీ), బీఎస్సీ (మ్యాథ్స్, స్టాటిస్టిక్స్, డాటా సైన్స్), బీఎస్సీ( బోటనీ, జువాలజీ, కెమిస్ట్రీ), బీఎస్సీ(మైక్రో బయాలజీ,జువాలజీ, కెమిస్ట్రీ) గ్రూపులు అందుబాటులో ఉన్నట్లు తెలిపారు. ఇంటర్మీడియట్ పాసైన విద్యార్థినిలు సంబంధిత సర్టిఫికెట్స్ తో ఈ నెల 15వ తేదీ నుండి కళాశాలలో ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు అడ్మిషన్స్ కొరకు సంప్రదించవచ్చని తెలిపారు.టీసీ, ఎస్ఎస్సీ మెమో, ఇంటర్మీడియట్ షార్ట్ మెమో, బోనఫైడ్ సర్టిఫికెట్స్, కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రాలు, ఆధార్ కార్డ్, ఐదు పాస్ పోర్ట్ సైజ్ ఫోటోలు, దోస్త్ ఐడితో ఆసక్తిగల విద్యార్థినిలు కళాశాలలో హాజరు కావాలని కోరారు.మరిన్ని వివరాలకు సెల్ నెంబర్ 7995010681లో సంప్రదించవచ్చని తెలిపారు.

# మర్రిగూడ మోడల్ స్కూల్‌లో టాపర్స్‌కు సన్మానం

మర్రిగూడ, ఏప్రిల్ 13(ప్రజాజ్యోతి ):మర్రిగూడ మోడల్ స్కూల్‌లో ఇంటర్మీడియట్ పరీక్షల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన టాపర్స్‌కు ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో పాటు వారి తల్లిదండ్రులను కూడా గౌరవిస్తూ మండల మండల విద్యాధికారి శారద,పాఠశాల ప్రిన్సిపాల్ ఉయ్యాల వెంకటేశం శాలువాలతో సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు సాధించిన విజయాలు మొదటి మెట్టు మాత్రమేనని, ఇకపై మరింత ఉన్నత లక్ష్యాలను సాధించే దిశగా కృషి చేయాలని సూచించారు. క్రమశిక్షణ,



పట్టుదలతో ముందుకు సాగితే వారు ఇంకా ఉన్నత స్థాయిలను అధిరోహించి పాఠశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొని విద్యార్థులను ప్రోత్సహించారు.

# హెల్మెట్ లేకుంటే పెట్రోల్ పోయొద్దు

## పెట్రోల్ బంకుల యజమానులకు చౌటుప్పల్ సిఐ రాములు సూచన

## రోడ్డు భద్రతను ప్రతి ఒక్కరు పాటించాలి

సంస్థాన్ నారాయణపురం,

ఏప్రిల్ 13, ( ప్రజాజ్యోతి) : హెల్మెట్ లేకుండా వచ్చిన వాహనాలకు పెట్రోల్ పోయవద్దని పెట్రోల్ బంక్ యజమానులకు చౌటుప్పల్ సిఐ రాములు సూచించారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా సోమవారం సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో సిఐ రాములు స్థానిక ఎస్సై జగన్ ల ఆధ్వర్యంలో ప్రజల తో కలిసి రోడ్డు భద్రత గురించి వివరించారు. సిఐ రాములు మాట్లాడుతూ హెల్మెట్లు లేకుండా వాహనాలు నడిపి ప్రమాదాలకు గురై ప్రాణాలను కోల్పోతున్నారని వివరించారు. అందుకే ద్విచక్ర వాహనాలు నడిపే ప్రతి ఒక్కరూ హెల్మెట్లు తప్పనిసరి పెట్టుకోవాలని సూచించారు. పెట్రోల్ బంక్ యజమానులు నిర్వాహకులు సైతం హెల్మెట్ లేని వారికి పెట్రోల్ పోయవద్దని హెచ్చరించారు. చిన్నపిల్లలు వాహనాలు నడపొద్దు అని సూచించారు. మైనర్లకు వాహనాలు ఇస్తే తల్లిదండ్రుల పై చర్యలు తీసుకోవాల్సి ఉంటుందని హెచ్చరించారు. అలాగే మండలంలోని అన్ని గ్రామాలలో గ్రామ పాలకవర్గాలు రాజకీయ పార్టీల నాయకులు గ్రామ రోడ్డు భద్రత కమిటీలను ఏర్పాటు చేసి భద్రత కోసం చర్యలు చేపట్టాలన్నారు. ఈ సందర్భంగా సంస్థాన్ నారాయణపురం గ్రామపంచాయతీ కార్యాలయంలో పాలకవర్గం రాజకీయ పార్టీలతో భద్రత పై సిఐ రాములు ప్రమాణాలు చేయించారు.



# నేరాల నివారణలో ప్రజలు భాగస్వామి కావాలి

### నిఘా నేత్రాలతో నేరాలకు అడ్డుకట్ట
### సీసీ కెమెరాల ఏర్పాటుకు ప్రజలు,వ్యాపారులు ముందుకు రావాలి
### ప్రజల రక్షణ కోసం పోలీస్ శాఖ నిరంతరం కృషి చేస్తుంది
### సూర్యాపేట జిల్లా ఎస్పీ నరసింహా

**సూర్యాపేట జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 13 (ప్రజాజ్యోతి):**

సూర్యాపేట టౌన్ పోలీస్ స్టేషన్ నందు 75 సీసీ కెమెరాలు అనుసంధానంతో ఏర్పాటుచేసిన కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్ జిల్లా ఎస్పీ నరసింహ సూర్యాపేట మున్సిపల్ చైర్ పర్సన్, మున్సిపల్ వైస్ చైర్మన్, మున్సిపల్ కమిషనర్ సూర్యాపేట డిఎస్పి,ఆర్డీవో,టౌన్ సీఐతో కలిసి సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ నేరాల నివారణ,నేరాల నియంత్రణ,నేరాల ఛేదనలో సీసీ కెమెరాలు ప్రాధాన్యత చాలా ఉందన్నారు.సీసీ కెమెరాలు ఏర్పాటుకు ప్రజలు వ్యాపారస్తులు ముందుకు రావాలని అన్నారు.నేరాల నివారణలో భాగస్వామ్యం కావాలని కోరారు.అభివృద్ధిలో రోజురోజుకు పురోగతి చెందుతున్న సూర్యాపేట జిల్లా కేంద్రంలో ప్రజల భద్రతకు సూర్యాపేట పోలీసులు కట్టుబడి ఉన్నట్లు తెలిపారు.భద్రతా చర్యల్లో భాగంగా సూర్యాపేట పట్టణంలో 75 సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి వాటిని నిత్యం పర్యవేక్షణ చేయటానికి పట్టణ పోలీస్ స్టేషన్ కు అనుసంధానం చేసి కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్ ను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.సీసీ కెమెరాల నిఘాలతో నేరాలను అరికట్టవచ్చని తెలిపారు.సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తే రక్షణగా నిలుస్తాయని, ఒక్కో సిసి కెమెరా 100 నేత్రాలతో వంద మంది పోలీసులతో సమానమని అన్నారు. పట్టణంలో మరింత రక్షణ





కల్పించడానికి సీసీ కెమెరాలు ఆధునికరిస్తున్నామని పేర్కొన్నారు.ఎక్కువ మొత్తంలో సిసి కెమెరాలు ఏర్పాటు చేస్తామని ఈ దిశగా ప్రజలకు, వ్యాపారస్తులకు అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్ష్మీ, వైస్ చైర్మన్ షఫీ ఉల్లా,సూర్యాపేట డిఎస్పి ప్రసన్నకుమార్,ఆర్డీవో జయప్రకాశ్ రెడ్డి,మున్సిపల్ కమిషనర్ హనుమంత్ రెడ్డి,టౌన్ సీఐ వెంకటయ్య, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను అమలు చేయాలి

### బిసిటియు రాష్ట్ర అధ్యక్షులు బెల్లంకొండ రామ మూర్తి
### బీసీటియు జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఘనంగా బీపీ మండల్ వర్ధంతి

**సూర్యాపేట జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 13 (ప్రజాజ్యోతి):**

దేశ జనాభాలో 60 శాతం ఉన్న బీసీలకు వెంటనే కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు విద్యా,ఉద్యోగ,రాజకీయ రంగాల్లో 42శాతం రిజర్వేషన్లను తక్షణమే అమలు చేయాలని బీసీ టీచర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు బెల్లంకొండ రామమూర్తి అన్నారు.సూర్యాపేట జిల్లా కేంద్రంలోని ఎంజీ రోడ్ లో బిహార్ మాజీ ముఖ్యమంత్రి దివంగత బిందేశ్వరి ప్రసాద్ మండల్ యాదవ్ వర్ధంతిని పురస్కరించుకొని బీ సిటీయు సూర్యాపేట జిల్లా శాఖ ఆధ్వర్యంలో సోమవారం ఆయన చిత్రపటానికి ఘనంగా పూలమాల వేసి నివాళులర్పించి మాట్లాడారు.బీపీ మండల్ కమిషన్ నివేదిక ఆధారంగా రిజర్వేషన్లు అమలు చేస్తామని కేంద్ర ప్రభుత్వం దివంగత మాజీ ప్రధానమంత్రి విపిసింగ్ ప్రభుత్వం హయాంలో మండల కమిషన్ నివేదికను సిఫార్సు లను ఆమోదించిందని,అనంతరంసుప్రీంకోర్టు తీర్పు ఇచ్చినప్పటికీ ఓబీసీలకు దేశవ్యాప్తంగా అమలు కావడం లేదని తెలిపారు.తమిళనాడు రాష్ట్రం తరహాలో 9వ షెడ్యూల్లో చేర్చి దేశవ్యాప్తంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు.బీసీలకు విద్యా, ఉద్యోగ, రాజకీయ రంగాల్లో న్యాయం జరగాలంటే రిజర్వేషన్లు అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు.పాలకులు మారుతున్న కానీ బీసీల జీవన విధానంలో మార్పులు రావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.స్వాతంత్ర్యం సిద్ధించి ఏడు దశాబ్దాలు గడిచినప్పటికీ బీసీలకు రిజర్వేషన్లలో అన్యాయం జరుగుతుందని అన్నారు.బీసీ నాయకులు జ్యోతుల చంద్రశేఖర్,దొంగర మహేష్ లు మాట్లాడుతూ కార్యక్రమంలో జనాభాలో సింహభాగం ఉన్న బీసీలకు ధామాషా ప్రకారం బీసీలకు రిజర్వేషన్ కల్పించాలని కోరారు.ఈ కార్యక్రమంలో బీసీటియు జిల్లా అధ్యక్షులు బెల్లంకొండ సైదులు గౌడ్, ప్రధాన కార్యదర్శి నేరెళ్ల దేవరాజ్, కోశాధికారి మండవ సైదులు,గౌరవ అధ్యక్షులు పోతురాజు నరసయ్య, అసోసియేటెడ్ అధ్యక్షులు మామిడి శ్రీనివాస్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ పిసిసి ఓబీసీ విభాగం రాష్ట్ర కోఆర్డినేటర్ బెంజారపు రమేష్ గౌడ్, సూర్యం గౌడ్,శ్రీధర్ గౌడ్, మన్నూరి నాగన్న, రామకృష్ణ,పిల్లుట్ల శ్రీహరి,మట్టపల్లి సైదులు,చిత్తలూరు శ్రీనివాస్,లింగాల రవి,లింగాల శ్రీను,చిత్తలూరి యాదగిరి,చిత్తలూరి శ్రీనివాస్,ఎం. ఉదయ్ కుమార్ పాల్గొన్నారు.



# ఇందిరమ్మ ఇల్లు ప్రారంభం



**భూదాన్ పోచంపల్లి, ఏప్రిల్ 13 (ప్రజాజ్యోతి)**

మండలంలోని ధర్మారెడ్డి పల్లి గ్రామంలో యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు గునుగుంట్ల శివ నూతన ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశాన్ని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు పాక మల్లేష్ యాదవ్, జిల్లా కాంగ్రెస్ నాయకులు సామ మధుసూదన్ రెడ్డి ప్రారంభించారు. అనంతరం కాసుల జ్యోతికి అనారోగ్య సహాయంగా రూ.86 వేల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో సురవి వెంకటేష్ గౌడ్, సురివి రాములు తదితర నాయకులు పాల్గొన్నారు.

# మద్యం మత్తు విషాదం... చెరువులో యువకుడు గల్లంతు



**భూదాన్ పోచంపల్లి, ఏప్రిల్ 13 (ప్రజాజ్యోతి)**

మండలంలోని గోస్కొండ గ్రామంలో విషాద ఘటన చోటుచేసుకుంది. ఆరుగురు స్నేహితులు మద్యం మత్తులో గ్రామ చెరువులోకి పడవలో వెళ్లి ప్రమాదానికి గురయ్యారు. సుమారు 300 మీటర్లు వెళ్లిన తర్వాత పడవ ఒక్కసారిగా బోల్తా కొట్టడంతో అందరూ నీటిలో పడిపోయారు. ఈ ఘటనలో ఐదుగురు ఈత కొట్టుకుని ప్రాణాలతో బయటపడగా, పాండాల శివ గౌడ్ (24) మాత్రం ఈత రాకపోవడంతో నీటిలో మునిగి గల్లంతయ్యాడు. గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. సరదాగా మొదలైన ప్రయాణం ఇలా విషాదాంతం కావడంతో కుటుంబ సభ్యులు, గ్రామస్తులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు.

## రోడ్డు భద్రతపై గ్రామ ప్రజలకు అవగాహన

మర్రిగూడ, ఏప్రిల్ 13(ప్రజాజ్యోతి ):తెలంగాణ రాష్ట్రప్రభుత్వం 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా చేపట్టింది. ఈ 99 రోజుల యాక్షన్ ప్లాన్లో భాగంగా సోమవారం రోజు మర్రిగూడ గ్రామ సర్పంచ్ వీరమళ్ళ శిరీషలోకేష్ గౌడ్ అధ్యక్షతన రోడ్డు భద్రతపై అవగాహన కల్పించడం జరిగింది. ఈ సందర్భంగా మర్రిగూడ సబ్ ఇన్స్పెక్టర్ మునగాల క్రిష్ణారెడ్డి మాట్లాడుతూ గ్రామంలో సర్పంచ్ అధ్యక్షతన కమిటీ ఏర్పాటు జరిగిందని ఈ కమిటీలో కార్యదర్శి,అంగడివాడి టీచర్, వార్డ్ సభ్యులు ,యూత్ సభ్యులు ,రిటైర్డ్ ఉద్యోగి ఉన్నరని తెలిపారు.కమిటీ సభ్యులు గ్రామంలోని ప్రమాద హాట్స్పాట్ల గుర్తింపుపై ప్రత్యేక దృష్టి సారించారు. ప్రజల భాగస్వామ్యంతో రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకుంటామని వాహనాలలో ప్రయాణించేటప్పుడు ప్రతి ఒక్కరు సీటు బెల్టు తప్పకుండా ధరించాలని, ఇన్సూరెన్స్, డ్రైవింగ్ లైసెన్స్ పత్రాలను తీసుకెళ్లాలని సూచించారు. అనంతరం గ్రామస్తులతో రోడ్డు భద్రతపై ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ శ్రీను నాయక్,రెవెన్యూ ఇన్స్పెక్టర్ జహీరుద్దీన్ పంచాయతీ కార్యదర్శి యూసుఫ్ ,వార్డ్ సభ్యులు కొండాపురం నరేష్,నల్ల చంద్రశేఖర్ గౌడ్ ,ఏఎన్ఎం అరుణ తదితరులు పాల్గొన్నారు.





# పెద్దగూడెంలో ఉచిత వైద్య శిబిరం



**భూదాన్ పోచంపల్లి, ఏప్రిల్ 13 (ప్రజాజ్యోతి)**

మండలంలోని పెద్దగూడెంలో కామినేని హాస్పిటల్ ఆధ్వర్యంలో నిర్వహించిన మెడికల్ క్యాంప్‌ను సర్పంచ్ పక్కీరు లత నర్సిరెడ్డి ప్రారంభించారు. ఈ శిబిరంలో ప్రజలకు వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన ఆరోగ్య సూచనలు అందించారు. అవసరమైన వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఆరోగ్య అవగాహన పెంపొందించడంలో ఈ కార్యక్రమం ఉపయోగకరంగా నిలిచిందని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కాలువలో మృతదేహం లభ్యం

నేరేడుచర్ల ఏప్రిల్ 13



(ప్రజా జ్యోతి ) నేరేడుచర్ల లో ఎల్బీనగర్ కాలువలో మృతదేహం లభ్యమైన సంఘటన సూర్యాపేట జిల్లా కందుల వారి గూడెం లో చోటు చేసుకుంది స్థానిక ఎస్సై రవీందర్ తెలిపిన వివరాల ప్రకారం జక్కలేరు గ్రామం నా రాయణపేట జిల్లా మక్తల్ మండలం రామప్ప వయసు 70 సంవత్సరాలు చెవి పోగులను బట్టి గొల్ల కురుమ సామాజిక వర్గానికి చెందినాడని భావించి ఇతను గొర్రెలు మేత కొరకు వచ్చారని ఇతను పెద్దమనిషి కావడంతో ప్రమాదవశాత్తు కాలువలో పడి చనిపోవడం జరిగింది అని ఫిర్యాదు కొరకు రిజిస్టర్ చేసి కేసు దర్యాప్తు చేయడం జరిగింది.

# కళాకారుల గుర్తింపు కార్డులపై స్పష్టత ఇవ్వాలి

**తెలంగాణ ప్రజా నాట్యమండలి జిల్లా ప్రధాన కార్యదర్శి చెల్లం పాండురంగారావు**

మర్రిగూడ, ఏప్రిల్ 13(మనం న్యూస్ ):రాష్ట్రంలోని కళాకారులకు జారీ చేయాల్సిన గుర్తింపు కార్డుల విషయంలో ప్రభుత్వం స్పష్టమైన సమాచారం అందించాలని తెలంగాణ ప్రజానాట్యమండలి జిల్లా ప్రధాన కార్యదర్శి పాండురంగారావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టర్ బి.చంద్ర శేఖర్ కి వినతిపత్రం అందజేశారు. ఇటీవల ప్రభుత్వం ప్రకటించిన పథకాలు సంక్షేమ కార్యక్రమాలు ఉన్నప్పటికీ గుర్తింపు కార్డుల జారీ ప్రక్రియపై సరైన మార్గదర్శక లేకపోవడం వల్ల గ్రామీణ ప్రాంత కళాకారులు గందరగోళానికి గురవుతున్నారు అని అన్నారు. కళాకారుల వివరాలు సేకరణ అర్హత ప్రమాణాలు దరఖాస్తు అంశాలపై అధికారుల వద్దకు వెళ్లిన సరైన సమాచారం అందడం లేదని పేర్కొన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి గుర్తింపు కార్డులు గ సంబంధించిన పూర్తి వివరాలు ప్రజలకు అందుబాటులో ఉంచాలని ఆన్లైన్,ఆఫ్లైన్ విధానాల్లో కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. జిల్లాలో ప్రత్యేక సహాయ కేంద్రాలను ఏర్పాటు చేసి కళాకారులకు మార్గ నిర్దేశం చేయాలని విజ్ఞప్తి చేశారు. కళాకారుల గుర్తింపు కార్డుల విషయంలో సమస్యలు పరిష్కరించకపోతే జిల్లావ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు.



# ద్విచక్ర వాహనాలపై ప్రయాణించేవారు హెల్మెట్ ధరించాలి...

## తుంగతుర్తి సర్కిల్ ఇన్స్పెక్టర్ నరసింహారావు..

**నూతనకల్ ...ఏప్రిల్ 13 (ప్రజా జ్యోతి):**

ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా మండల పోలీస్ స్టేషన్ పరిధి నూతనకల్, ఎర్ర పహాడ్ గ్రామాలలో రోడ్డు భద్రత పై గ్రామ సభ ఏర్పాటు చేసి 'అరైవ్ – అలైవ్ ,డ్రగ్స్ నివారణ పై అవగాహన సదస్సు ఘనంగా ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో తుంగతుర్తి సర్కిల్ ఇన్స్పెక్టర్ నరసింహారావు హాజరై రోడ్డు భద్రత గురించి జిల్లా ఎస్పీ ఆదేశమేరకు మండల పరిధిలోని అన్ని గ్రామాలలో రోడ్డు భద్రత, గ్రామసభలు నిర్వహించామని గ్రామాలలో గ్రామ పరిపాలన అధికారులు గ్రామ ప్రజాప్రతినిధులు గ్రామ ప్రజలు మహిళలు ప్రభుత్వ ఉద్యోగులతో కలిపి రోడ్డు భద్రత కమిటీలు ఏర్పాటు చేశామని తెలిపారు.ప్రతి ప్రయానికుడు సురక్షితంగా గమ్యం చేరడమే లక్ష్యంగా పోలీస్ శాఖ రోడ్డు భద్రతా నియమాల పట్ల అవగాహన కల్పిస్తుందని రోడ్డు భద్రతా నియమాలు పాటిస్తూ ముందస్తు జాగ్రత్తలు పాటిస్తూ రోడ్డు ప్రమాదాల బారిన పడకుండా జాగ్రత్తగా ఉండాలని తెలిపారు.రోడ్డు ప్రమాదాల నివారణ కోసమే మండల పరిధిలోని అన్ని గ్రామాల్లో గ్రామ రోడ్డు భద్రత కమిటీలు ఏర్పాటు చేశామని,ఈ రోడ్డు భద్రత కమిటీల ద్వారా ప్రజలను పౌరులను రోడ్డు భద్రతా నియమాల పట్ల చైతన్యవంతం చేస్తామని సూచించారు. జిల్లా ఎస్పీ నర్సింహా ఆదేశాల మేరకు రోడ్డు భద్రత ప్రమాదాల నివారణ పై పటిష్టంగా పనిచేస్తున్నామని తెలిపారు.నేటి యువత బైకులపై నియంత్రణ లేకుండా అతివేగంగా వాహనాలు నడుపుతూ రోడ్డు ప్రమాదాల బారిన పడుతున్నారని ఎదుటివారిని కూడా ప్రమాదాల బారిన పడేస్తున్నారని ఈ రోడ్డు ప్రమాదాల వల్ల ప్రజలు అర్ధాంతరంగా ప్రాణాలు కోల్పోతున్నారని కుటుంబాలు రోడ్డు పాలవుతున్నాయని సూచించారు. జాగ్రత్తలు పాటించడం ద్వారానే రోడ్డు ప్రమాదాల నివారించగలమన్నారు.రోడ్డు ప్రమాదాల నివారణ కోసం రోడ్డు భద్రత కమిటీలు ఏర్పాటుచేసి ప్రమాదాల నివారణకు కృషి చేస్తామని,కాలనీలు గ్రామాలలో ఉన్న రోడ్డు ప్రమాద స్థలాలను గుర్తించి అక్కడ ప్రమాదాల నిర్మూలనకు సవరణ చర్యలు చేపడతాయని,చెట్లపొదులు తొలగించడం రోడ్డును మరమ్మత్తు చేయడం,కరెంటు తీగలు తొలగించడం లాంటి చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు.నేటి యువత దేశానికి వెన్నెముక




అని,అటువంటి యువశక్తిని నిర్వీర్యం చేసేందుకు డ్రగ్స్ మాఫియా పన్నుతున్న కుట్రల పట్ల అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు.డ్రగ్స్ అనే మత్తు ఊబిలో చిక్కుకుని బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని, గంజాయి లేదా ఇతర మత్తు పదార్థాల సరఫరా గురించి ఎలాంటి సమాచారం ఉన్నా భయం లేకుండా వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు అత్యంత గోప్యంగా ఉంచుతామని సిఐ భరోసా ఇచ్చారు.అనంతరం 'అరైవ్ – అలైవ్' కార్యక్రమ ఉద్దేశాన్ని వివరిస్తూ ప్రతి రోజూ ఉపాధి కోసం బయటకు వెళ్లే వ్యక్తులు తిరిగి క్షేమంగా తమ కుటుంబ సభ్యుల వద్దకు చేరుకోవడమే ఈ ప్రాజెక్టు ప్రధాన లక్ష్యమని తెలిపారు.ముఖ్యంగా వాహనదారులు, డ్రైవర్లు ట్రాఫిక్ నియమాలను తూచ తప్పకుండా పాటించాలని, రోడ్డు భద్రత పట్ల అవగాహన కలిగి ఉండాలని సూచించారు.ఇదే క్రమంలో చుట్టుపక్కల ఉన్న ప్రధాన రహదారుల మీద చెట్ల కొమ్మలు భారీగా పెరిగి ఉండడంతో వాటిని దగ్గర ఉండి క్లియర్ చేయటం జరిగిందని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో తహసిల్దార్ శ్రీనివాసరావు ఎంపీడీవో సునీత ఎస్సై నాగరాజు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నాగం సుధాకర్ రెడ్డి స్థానిక సర్పంచ్ మహేశ్వరం మల్లికార్జున్ బొడ్డుపల్లి అంజయ్య ఆర్ ఐ ఆశా కార్యకర్తలు అంగన్వాడి టీచర్లు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

# జలియన్ వాలా బాగ్ అమరులకు ఘన నివాళి

**మిర్యాలగూడ, ఏప్రిల్ 13,( ప్రజాజ్యోతి ):**

మిర్యాలగూడ పట్టణం అంబేద్కర్ విగ్రహం దగ్గర సోమవారం జలియన్ వాలా బాగ్ అమరవీరులకు ఎంసీపీఐయు నల్గొండ జిల్లఐకెఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు మట్టయ్య, ఎంసీపీఐయు జిల్లా కార్యదర్శి సైదమ్మ, ఎ ఐఎఫ్డివై రాష్ట్ర ఉపాధ్యక్షుడు కాశి ఎఐఎఫ్డిఎస్ జిల్లా కార్యదర్శి భరత్ ల ఆధ్వర్యంలో నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 1919 ఏప్రిల్ 13 వ తేదీన రౌలత్ చట్టాన్ని వ్యతిరేకిస్తూ మరియు దేశ స్వాతంత్ర్య ఉద్యమ కార్యకర్తలు సైపుద్దీన్ స్విచ్లు, సత్యపాల్ అరెస్టులను నిరసిస్తూ నాటి బ్రిటిష్ పంజాబ్ లోని అమృతసర్ జలియన్ వాలా బాగ్ పార్కులో పంజాబ్ ప్రజల నూతన సంవత్సరం బైషాఖి ఉత్సవాలు సందర్భంగా జలియన్ వాలా బాగ్ పార్కులో సమావేశమైన ప్రజలపై నాటి బ్రిగేడియర్ జనరల్ ఆర్ఇహెచ్, డయ్యర్ బ్రిటిష్ ఇండియన్ ఆర్మీ కి చెందిన గుర్కా, సిక్కు పదాతిదళ రెజిమెంట్లతో ప్రజలను చుట్టూముట్టి కాల్పులు జరపారన్నారు. ఈ దుర్ఘటనలో వేలాదిమంది భారతీయులు అమరులయ్యారున్నారు. ఈ సంఘటనను సామ్రాజ్యవాద వ్యతిరేక దినంగా జరపాలన్నారు. బ్రిటిష్ పాలకులు తన మిల్ట్రీ తో జలియన్ వాలా బాగ్ పార్క్ లో సమావేశం ఐతున్న ప్రజలపై విచ్చలవిడిగా తమ దగ్గర ఉన్న మందు గుండ్ల సామాగ్రి అయిపోయేంత వరకు కాల్పులు జరపారన్నారు. నాటి నియంతృత్వ పద్ధతులకు మద్దతుగా నేటి కేంద్ర పాలకులు అమెరికా సామ్రాజ్య వాద దేశాల దోపిడీకి వత్తాసు పలుకుతూ, దేశ సార్వభౌమత్వం ను, స్వయంపోషక ఆర్థిక విధానాన్ని సామ్రాజ్యవాద కార్పోరేట్ శక్తుల ముందు మోకరిల్లి దేశభక్తిని కోల్పోయిన తీరు స్పష్టంగా కనిపిస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో కిరణ్, మోహన్ నాయక్, వీరన్న, రవీందర్, మల్లమ్మ, మాధవి పాల్గొన్నారు.



# ప్రతి ఒక్కరూ ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలి

సూర్యాపేట జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 13 (ప్రజాజ్యోతి):ప్రతి ఒక్కరూ ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలని సూర్యాపేట మున్సిపల్ 48వ వార్డ్ కౌన్సిలర్ వెలుగు వెంకన్న అన్నారు.సోమవారం జిల్లా కేంద్రంలోని ఆ వార్డులో గల కోట మైసమ్మ గుడి సమీపంలో గల ముదిరాజ్ భవన్ లో గిరి నగర్ పీహెచ్ సీ ఆధ్వర్యంలో నిర్వహించిన వైద్య శిబిరంలో ఆయన పాల్గొని మాట్లాడారు.పౌష్టికాహారం, వ్యాయామం, ఒత్తిడి లేని జీవనశైలి ద్వారా శారీరక, మానసిక ఆరోగ్యాన్ని పెంపొందించుకోవచ్చని అన్నారు.బీపీ,షుగర్ బాధితులు పెరుగుతున్న నేపథ్యంలో ప్రతి ఒక్కరూ ఆరోగ్యం పట్ల అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందన్నారు.క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు చేసుకోవాలని పేర్కొన్నారు. ఈ వైద్య శిబిరంలో బీపీ, షుగర్ టెస్టులు చేసి అవసరమైన వారికి మందులను ఉచితంగా అందజేసినట్లు తెలిపారు.జ్వరం,దగ్గు ఉన్నవారికి కూడా మందులు ఇచ్చినట్లు చెప్పారు.ప్రతి ఒక్కరూ



ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ వీర్లపాటి వాసు, డాక్టర్ సాయి కుమార్, డాక్టర్ నదీర్, ఏఎన్ఎం శాంతకుమారి, ఆశా వర్కర్లు శ్రీలత, విజయ,శ్రీలత,నల్లమేకల వెంకన్న,కోల నిరంజన్,కోల వీరేందర్, భరత్, దయాకర్, వార్డు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# హాలియాలో రహదారులకు మహర్దశ



**హాలియా,ఏప్రిల్13(ప్రజా జ్యోతి)**

హాలియా మున్సిపాలిటీ పరిధిలోని ఎనిమిదవ వార్డులో గుంతల మయమైన రోడ్ల నిర్మాణ పనులు ముమ్మరంగా సాగుతున్నాయి.సోమవారం మున్సిపల్ చైర్మన్ చింతల చంద్రారెడ్డి సహకారంతో వార్డు కౌన్సిలర్ ముఖ్య సలహాదారులు మైనార్టీ సెల్ అధ్యక్షుడు మహమ్మద్ మజాహర్ మొహినుద్దీన్ మట్టిని పోయించి రోడ్లను చదును చేయించారు. రోడ్డు నిర్మాణ పనులను సలహాదారులు పర్యవేక్షించారు. దీంతో రాకపోకలకు వాహనదారులకు ఇబ్బందులు తొలగిపోవడంతో పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు.కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి

### సూర్యాపేట జిల్లా అదనపు కలెక్టర్ సీతారామారావు



సూర్యాపేట కలెక్టరేట్ ఏప్రిల్ 13(ప్రజాజ్యోతి):ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులను అధికారులు నిర్లక్ష్యం చేయకుండా పరిష్కరించాలని జిల్లా అదనపు కలెక్టర్ కె.సీతారామారావు అన్నారు. సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల వద్ద నుండి ఆయన అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి పెండింగ్ దరఖాస్తులకు అధిక ప్రాధాన్యత ఇస్తూ ఎప్పటికప్పుడు పరిష్కరించాలని సూచించారు. ప్రజావాణి కార్యక్రమంలో భూ సమస్యలకి సంబందించి 40 దరఖాస్తులు, మున్సిపాలిటీ 13, డిపిఓ 5, డిడబ్ల్యుఓ 2, మిగిలిన 35 దరఖాస్తులు వివిధ శాఖలకి చెందినవని, మొత్తం 95 దరఖాస్తులు వచ్చాయని తెలిపారు.ఈ దరఖాస్తులను పరిష్కరించేందుకు శాఖల వారీగా పంపించటం జరిగిందని అన్నారు.ఈ కార్యక్రమంలో



కలెక్టరేట్ ఏవో సుదర్శన్ రెడ్డి, డిఆర్డిఓ అడిషనల్ పీడీ సురేష్, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# అసైన్డ్ భూములకు శాశ్వత పట్టాలు ఇచ్చి అన్ని హక్కులు కల్పించాలి.

### బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు కట్ట మల్లేష్ గౌడ్

**వేములపల్లి ఏప్రిల్ 13 (ప్రజా జ్యోతి) :-**

అసైన్డ్ భూముల కు పట్టాలు ఇచ్చి హక్కులు కల్పించాలని టిఆర్ఎస్ జిల్లా నాయకుడు కట్ట మల్లేష్ గౌడ్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని తాసిల్దార్ ఆఫీస్ కి శెట్టిపాలెం ముల్లపాడు ఇటిక్యాల ప్రజలతో కలిసి ర్యాలీగా వచ్చి తాసిల్దార్ హేమలత కి వినతి పత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ నాయకులు అధికారంలోకి రాకముందు వరంగల్ రైతు డిక్లరేషన్ సభలో కాంగ్రెస్ పార్టీ అధినేత రాహుల్ గాంధీ మాట్లాడుతూ తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన 100 రోజులలోనే అసైన్డ్ భూములకు పట్టాలు కల్పించి అన్ని హక్కులను కల్పించేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 28 నెలలు గడిచినప్పటికీ వాటి పట్టాల గురించి ఊసే ఎత్తడం లేదని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి పేదరైతుల పట్లచిత్తశుద్ధి ఉంటే వెంటనే పట్టాలు ఇప్పించి హక్కులు కల్పించాలని డిమాండ్ చేశారు. ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ నిరుపేదలకే అసైన్డ్ భూములు ఉన్నాయన్నారు. ఈ భూములను పంట పొలాలుగా మార్చి పంట పండించుకోవడానికి తప్ప వారి కుటుంబ ఆర్థిక అభివృద్ధికి తోడ్పాటు లేకుండా అయిందని ఆవేదన వ్యక్తం చేశారు. కొంతమంది నిరుపేదలు ఆడ బిడ్డలకు పసుపు కుంకుమ కింద భూమి ఇచ్చినప్పటికీ వారికి పట్టాలు కాక తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. ఇప్పటికైనా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం అసైన్డ్ భూములకు పట్టాలు కల్పించి హక్కులు కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పెదపంగ సైదులు, మాజీ ఎంపీటీసీ మజ్జిగపు సుధాకర్ రెడ్డి గోపాల్ రావు బంటు పిచ్చయ్య ఫకీరయ్య భిక్షం సుజాత సోవమ్మ శేఖర్ రాములమ్మ తదితరులు పాల్గొన్నారు.




# రోడ్డు ప్రమాదాలపై అప్రమత్తత అవసరం

### రోడ్డు భద్రత ప్రమాణాలను పాటించాలి

### - సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీను నాయక్

### - స్థానికులతో రోడ్డు భద్రత ప్రతిజ్ఞ

**నాగార్జునసాగర్ ఏప్రిల్ 13 ప్రజా జ్యోతి**

ప్రతి ఒక్క వాహనదారుడు రోడ్డు భద్రత నియమావళిని పాటించాలని నాగార్జునసాగర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీను నాయక్ అన్నారు,సోమవారము పైలాన్ కాలనీలోని,మత్స్యకార భవనంలోని,హిల్ కాలనీలోని ఒకటవ వార్డులోనూ పోలీస్ శాఖ ఆధ్వర్యంలో రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు,ఈ సందర్భంగా సర్కిల్ ఇన్స్పెక్టర్ శీను నాయక్ స్థానిక ప్రజలతో రోడ్డు భద్రత నియమా వాళ్ళని పాటించాలని ప్రతిజ్ఞ చేయించారు, ఈ కార్యక్రమంలో సాగర్ శీను నాయక్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ మనిషి ప్రాణం చాలా విలువైనదని రోడ్డు భద్రత నియమావళిని పాటించకుండా ప్రమాదాలకు గురవుతున్నారని అలాకాకుండా భద్రత నియమాలని పాటించి సురక్షితంగా ఉండాలని కోరారు, ద్విచక్ర వాహనదారులు ముఖ్యంగా హెల్మెట్ ధరించాలని సూచించారు,అలాగే కారు నడిపేవారు సీట్ బెల్ట్ పెట్టుకోవాలని అన్నారు,అలాగే మైనర్లకు వాహనాలు ఇవ్వకూడదని తాగి వాహనాలు నడిపిన కూడా చర్యలు తప్పవని అన్నారు, గంజాయి డచ్ వంటి మాదకద్రవ్యాలకు యువత బానిస కావద్దని హెచ్చరించారు, రోడ్డు భద్రత వారోత్సవాల్లో భాగంగా నిర్వహించిన కార్యక్రమంలో ప్రజలు ప్రజాప్రతినిధులు అధికారులతో కలిసి సమావేశం నిర్వహించారు ఈ కార్యక్రమంలో ప్రజలు కూడా భాగస్వామ్యం కావాలని అన్నారు,ఈ కార్యక్రమంలో నందికొండ మున్సిపల్ చైర్ పర్సన్ ముఖ్య సలహాదారుడు సుమన్, కౌన్సిలర్ సాగర్ బాబు,సలహాదారులు,మైలపల్లి వెంకటేష్,నకిరే కంటి సైదులు, రాజగోపాల్ రెడ్డి,పట్టణ ఓబిసి అధ్యక్షులు జంగన్న,నాగార్జునసాగర్ పట్టణ మత్స్యకారుల సంఘం అధ్యక్షులు కారే రమణ,కార్యదర్శి



తాతారావు,మైనార్టీ నాయకులు ముజీబ్,ది కొండ వేణు,రఘు, జయరాం,సత్యనారాయణ రెడ్డి,రాంబాబు, ఏఎస్ఐ గురునాథం,నాగేశ్వరరావు,జావీద్ రాజేష్,సతీష్,మున్సిపల్ సిబ్బంది బాలాజీ, తదితరులు పాల్గొన్నారు.



# అగ్ని ప్రమాదాలు జరగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలి

## సూర్యాపేట జిల్లా అదనపు కలెక్టర్ కె.సీతారామారావు



సూర్యాపేట జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 13 (ప్రజాజ్యోతి):అగ్నిమాపకశాఖ వారి నియమాలు పాటిస్తూ ప్రమాదాలు జరగకుండా హోటల్ నిర్వాహకులు తగిన జాగ్రత్తలు పాటించాలని అదనపు కలెక్టర్ కె.సీతారామరావు సూచించారు.అగ్నిమాపక వారోత్సవాలలో భాగంగా సోమవారం కలెక్టరేట్ లో అగ్ని నివారణ పట్ల అవగాహన పోస్టర్లను అదనపు కలెక్టర్ ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హోటళ్లలో అగ్నిమాపక పరికరాలు అన్ని వేళలా పని చేసేలా ఉంచాలని అన్నారు.ప్రతి అంతస్తులో మెట్ల ద్వారాలు, అగ్నిమాపక పరికరాల స్థానం తెలిపే ఎస్కేప్ ప్లాన్ ఉంచాలని తెలిపారు.ఎయిర్ కండిషనర్ ద్వారా మంటలు వ్యాప్తి చెందకుండా డ్యాంపర్స్ ఏర్పాటు చేయాలని, వాటిని ఆటోమేటిక్ డిటెక్టివ్ సిస్టంకు అనుసంధానం చేయాలని సూచించారు.విద్యుత్ వైరింగ్, స్విచ్ లు, ఇతర పరికరాలు క్రమం తప్పకుండా చెక్ చేసుకోవాలని అన్నారు. ఏమైనా లోపాలు ఉంటే సరి చేసుకోవాలని అన్నారు.సిబ్బంది అందరికీ హోటల్ ఎక్విప్మెంట్ పై శిక్షణ ఇవ్వాలని తెలిపారు.తరచూ మాక్ డ్రిల్స్ నిర్వహించాలని, అగ్నిప్రమాదం లాంటి అత్యవసర సమయంలో ఏ విధంగా ప్రవర్తించాలో శిక్షణ ఇవ్వాలని పేర్కొన్నారు.వంట గదిలో అగ్నిప్రమాదం జరగకుండా ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని,ముఖ్యంగా ఎల్పిజి, సిలిండర్ లలో ఇతర వస్తువులు భద్రపరిచే చోట తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు.హోటల్ లలో బస చేసే ముందు అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని, ముఖ్యంగా ప్రమాద సమయంలో బయటకు వెళ్లే మార్గాలపై అవగాహన కలిగి ఉండాలని సూచించారు.ఈ కార్యక్రమంలో అగ్నిమాపక శాఖ అధికారి జానయ్య, ముఖ్య ప్రణాళిక అధికారి కిషన్, జిల్లా సంక్షేమ అధికారి నర్సింహారావు, అడిషనల్ పిడి. సురేష్, డిఎంఓ నాగేశ్వర శర్మ, కలెక్టరేట్ ఏవో సుదర్శన్ రెడ్డి, జిల్లా స్పోర్ట్స్ అధికారి వెంకట్ రెడ్డి,అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అంగన్‌వాడీ కేంద్రంలో పోషక అభియాన్ కార్యక్రమం

**పెన్ పహాడ్ ఏప్రిల్ 13(ప్రజా జ్యోతి):**



మండల పరిధిలోని నాగులపహాడ్ గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రంలో పోషక అభియాన్ కార్యక్రమం వైభవంగా నిర్వహించారు. అంగన్వాడి టీచర్ లక్ష్మి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమం కేవలం ఒక ప్రభుత్వ కార్యక్రమంగా కాకుండా, గ్రామ ప్రజల ఆరోగ్యంపై శ్రద్ధ చూపించే మానవీయ ప్రయత్నంగా నిలిచింది. గ్రామంలోని చిన్నారులు, గర్భిణీ స్త్రీలు, బాలింతలు ఆరోగ్యంగా ఉండాలనే లక్ష్యంతో నిర్వహించిన ఈ కార్యక్రమానికి గ్రామస్తులు పెద్ద ఎత్తున హాజరయ్యారు. అంగన్‌వాడీ సిబ్బంది చిన్నారులకు పోషకాహారం ప్రాముఖ్యతను వివరించడంతో పాటు, తల్లులకు సమతుల ఆహారం తీసుకోవడం ఎంత అవసరమో అవగాహన కల్పించారు. చిన్నారులు ఆరోగ్యంగా పెరిగితేనే దేశ భవిష్యత్తు బలంగా ఉంటుంది అనే సందేశాన్ని ఈ కార్యక్రమం ద్వారా అందించారు. గ్రామంలో సాధారణంగా కనిపించే పోషకాహార లోపం సమస్యను తగ్గించేందుకు ఈ తరహా కార్యక్రమాలు ఎంతో ఉపయోగపడతాయని గ్రామ పెద్దలు తెలిపారు. అంగన్‌వాడీ కేంద్రంలో చిన్నారులకు పోషకాహారంతో కూడిన ఆహారాన్ని పంపిణీ చేయడం, గర్భిణీ స్త్రీలకు ఆరోగ్య సూచనలు ఇవ్వడం జరిగింది. కార్యక్రమంలో పాల్గొన్న తల్లులు తమ పిల్లల ఆరోగ్యం గురించి మరింత అవగాహన పొందామని తెలిపారు. గ్రామంలోని ప్రతి చిన్నారి ఆరోగ్యంగా, ఆనందంగా ఎదగాలని ఆశిస్తూ పోషకాహారం ప్రాముఖ్యతను గుర్తుచేసిన ఈ పోషక అభియాన్ కార్యక్రమం గ్రామ ప్రజలలో మంచి స్పందన పొందింది. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ నిరంజన్ రెడ్డి, ఉపసర్పంచ్ రాయి రమేష్, వార్డ్ మెంబర్లు బక్కమ్మ, గ్రామ కార్యదర్శి దివ్యభారతి, ప్రభుత్వ ఉపాధ్యాయులు కృష్ణమూర్తి, ఆశా కార్యకర్త పార్వతీ, విబికె ప్రమీల అంగనవాడి సహాయకురాలు త్రివేణి గ్రామస్తులు గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# బాటసారుల దాహార్తిని తీర్చేందుకే చలివేంద్రాల ఏర్పాటు

సూర్యాపేట జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 13 (ప్రజాజ్యోతి):బాటసారుల దాహార్తిని తీర్చేందుకే చలివేంద్రాలను ఏర్పాటు చేసినట్లు సూర్యాపేట మున్సిపల్ చైర్ పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్షాది, మున్సిపల్ కమిషనర్ సిహెచ్.హనుమంత రెడ్డి,సుధాకర్ గ్రూప్ ఆఫ్ ఇండస్ట్రీస్ ఎండి మీలా మహదేవ్ అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయం ఎదుట, 48వ వార్డులో సుధాకర్ గ్రూప్ ఆఫ్ ఇండస్ట్రీస్ వారి సౌజన్యంతో సూర్యాపేట మున్సిపాలిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాలను వారు ప్రారంభించి మాట్లాడారు.ప్రస్తుతం ఎండలు తీవ్రమవుతున్న నేపథ్యంలో జిల్లా కేంద్రానికి వచ్చే వివిధ ప్రాంతాల ప్రజల దాహార్తిని తీర్చేందుకు ప్రతి సంవత్సరం చలివేంద్రాలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.వడదెబ్బకు గురికాకుండా డిహైడ్రేషన్ కు లోను కాకుండా ప్రతి ఒక్కరు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.వేసవిలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావాలని పిలుపునిచ్చారు.



# విద్యుత్ ఆర్టిజన్ల సమస్యలను పరిష్కరించాలి

సూర్యాపేట జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 13 (ప్రజాజ్యోతి):విద్యుత్ ఆర్టిజన్ల సమస్యలను పరిష్కరించాలని టివిఏఈ జేఏసీ సూర్యాపేట డివిజన్ చైర్మన్ గణేష్ బాబు, కన్వీనర్ సిహెచ్ తిరుపతయ్య, కో కన్వీనర్ శ్రీధర్ రెడ్డి అన్నారు.సోమవారం జిల్లా



కేంద్రంలోని జమ్మిగడ్డలో గల విద్యుత్ సర్కిల్ కార్యాలయం వద్ద విద్యుత్ ఆర్టిజన్, అన్‌మ్యాన్డ్, పీస్ రేటు కార్మికులు 6వ రోజు నిరవధిక సమ్మెను నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్మికులందరికీ సర్వీస్ రూల్స్ అమలు చేయాలని అన్నారు. అన్ని అర్హతలు కలిగి ఉండి అవుట్ సోర్సింగ్, కాంట్రాక్టు కార్మికులుగా పనిచేస్తున్న వారిని ఆర్టిజన్లుగా గుర్తించాలని కోరారు.ఒకే సంస్థలో ఒకే రూలు అమలు చేయాలని అన్నారు.గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం పట్టించుకోలేదని, కాంగ్రెస్ ప్రభుత్వంలో కూడా ఇబ్బందులు పడుతున్నామన్నారు. విద్యుత్ ఆర్టిజన్‌లు, బిల్ కలెక్టర్లు అతి తక్కువ వేతనంతో పనిచేస్తున్నామని, వారికి స్టాండింగ్ ఆర్డర్స్ రద్దు చేసి ఏపీఎస్ఈబీ రూల్స్ అమలు చేయాలని డిమాండ్ చేశారు.కనీస వేతన చట్టాన్ని అమలు చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో టివిఏఈ జేఏసీ జిల్లా మహిళా విభాగం నాగమణి, డివిజన్ మహిళా విభాగం దీప్తి, వెంకన్న, నరేందర్, మారయ్య, రవీంద్రచారి, శ్యామ్, మురళి, ఇబ్రహీం, రాంబాబు, నాగరాజు, శివలీల, లక్ష్మి, శ్రీవిద్య, మల్లేష పాల్గొన్నారు.

# అవగాహనతోనే ప్రమాదాల నివారణ - పోల్నేడి నర్సమ్మ

గుడిమల్కాపురం, ఏప్రిల్ 13 (ప్రజా జ్యోతి): అవగాహనతోనే ప్రమాదాల నివారణ సాధ్యమని సర్పంచ్ పోల్నేడి నర్సమ్మ శ్రీనివాస్ అన్నారు. రోడ్డు భద్రత వారోత్సవాల సందర్భంగా చింతలపాలెం మండలం గుడిమల్కాపురం గ్రామ పంచాయతీలో సోమవారం గ్రామ సభ నిర్వహించారు. ఈ సమావేశానికి సర్పంచ్ పోల్నేడి నర్సమ్మ శ్రీనివాస్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా గ్రామస్థులకు రోడ్డు భద్రతపై అవగాహన కల్పిస్తూ ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటించాలని సూచించారు. హెల్మెట్ ధరించడం, సీట్ బెల్ట్ వినియోగం, మద్యం సేవించి వాహనం నడపకూడదని హెచ్చరించారు. గ్రామంలో ప్రమాదాల నివారణకు అవసరమైన చర్యలు తీసుకోవాలని, ప్రతి ఒక్కరూ బాధ్యతతో వ్యవహరించాలని సభలో నిర్ణయించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మేడిశెట్టి నరసింహ రావు, పంచాయతీ కార్యదర్శి అనిత కుమారి, సోమా వెంకటేశ్వర్లు, వెంకయ్య, పొల్ల ఆదినారాయణ, రమణ, కొండారెడ్డి, బోధ లక్ష్మరెడ్డి, దేవిరెడ్డి సాంబిరెడ్డి, దేవిరెడ్డి వెంకటరెడ్డి, అంగజాల శ్రీను, ప్రభు, చిలకలపల్లి వెంకటేశ్వర్లు, బండారు గోపి, దాసోజ గోపి, ఆశ వర్కర్లు, అంగన్వాడీ సిబ్బంది, అవుకు నాగయ్య పలువురు గ్రామస్థులు పాల్గొన్నారు.



# వాహనదారులు హెల్మెట్ తప్పనిసరి ధరించాలి ... సిఐ రామకృష్ణారెడ్డి.



**నడిగూడెం, ఏప్రిల్ 13, ప్రజా జ్యోతి:**

వాహనదారులు ప్రయాణ సమయంలో తప్పకుండా హెల్మెట్ ధరించాలని మునగాల సీఐ రామకృష్ణారెడ్డి కోరారు.తెలంగాణ ప్రజా ప్రభుత్వం నిర్వహిస్తున్న ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా అరైవ్- ఎలైవ్ నినాదంతో రోడ్డు భద్రత వారోత్సవాలను పురస్కరించుకొని నడిగూడెం గ్రామ పంచాయతీ నందు సర్పంచ్ దున్నా శ్రీనివాస అధ్యక్షతన సోమవారం నిర్వహించిన గ్రామ సభలో పాల్గొని మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకున్న 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో నేటి నుండి ఏప్రిల్ 18 వరకు భద్రత వారోత్సవాల పై ప్రజలను భాగస్వామ్యం చేసేందుకు కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రహదారి భద్రతపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించడం,అత్యవసరమని తెలిపారు.ప్రతి సంవత్సరం జరిగే రోడ్డు ప్రమాదాలకు మానవ తప్పిదాలే ప్రధాన కారణమవుతున్నాయని అన్నారు.అతివేగంగా వెళ్లి ప్రాణాలు తీసుకోవద్దని,ప్రతి ఒక్కరు హెల్మెట్ ధరించి ప్రాణాలను కాపాడుకోవాలని సూచించారు.సెల్ఫ్ డ్రైవింగ్ ముఖ్యమని అన్నారు.అతివేగంతో వెళ్లి ప్రమాద బారిన పడి కుటుంబంలో విషాదం మిగల్చవద్దని సూచించారు.మైనర్లకు వాహనాలు ఇవ్వొద్దని వాహనదారులను కోరారు. ప్రజలందరూ ట్రాఫిక్ నియమాలు పాటించాలన్నారు.ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ దున్నా శ్రీనివాస్ రహదారి భద్రతపై ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ సోమపంగు సూరయ్య, ఎంపీడీవో మాల్సూర్ నాయక్, ఎస్సై జి అజయ్ కుమార్, ఏపిఎం దుర్గాప్రసాద్,ఏవో మల్సూర్,పల్లె దవాఖాన డాక్టర్ హరినాథ్,ఉప సర్పంచ్ ఎలుగురి నాగరాజు,ఆర్ఐ గోపాలరావు,పంచాయతీ కార్యదర్శి యలక ఉమారాణి, జిపిఓ కోటయ్య,వార్డు సభ్యులు దున్నా లింగయ్య,దున్న మనీషా,కాసాని శైలజ, అంగన్వాడీ టీచర్లు,ఆశా కార్యకర్తలు ఫీల్డ్ అసిస్టెంట్, మహిళా సంఘాల నాయకులు గ్రామస్తులు, యువజన సంఘాలు, వాహనదారులు పాల్గొన్నారు.

# ఘనంగా జల మహోత్సవ ర్యాలీ..

నూతనకల్.. ఏప్రిల్ 13 (ప్రజా జ్యోతి):

మండల పరిధిలోని అలుగునూరు గ్రామంలో జలజీవన్ మిషన్ వారి ఆధ్వర్యంలో సోమవారం జల మహోత్సవం,రోడ్డు భద్రతల పై గ్రామసభ నిర్వహించి పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించారు ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కాస నరేందర్ యాదవ్ మాట్లాడుతూ గ్రామ ప్రజలు నీటిని పొదుపుగా వాడుకోవాలని,రోడ్డు నియమాలను పాటిస్తూ సురక్షిత ప్రయాణం చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఆర్డబ్ల్యూఎస్ డిఈ రమేష్, ఏఈలు అశోక్,ఉదయ్ కుమార్ ఉప సర్పంచ్ గోరంట్ల వెంకన్న, వార్డు మెంబర్లు వెంకటరత్నం, కొండలు ఉప్పలమ్మ,రేస్ విజయ్, వనం నాగరాజ్,సోమలింగం, పంచాయతీ కార్యదర్శి రమేష్, సిబ్బంది,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.




# రైతుల శ్రేయస్సే ప్రభుత్వ లక్ష్యం: నిడమనూరు మార్కెట్ కమిటీ చైర్మన్ అంకతి సత్యం

నిడమానూరు, ఏప్రిల్ 13 (ప్రజాజ్యోతి) :రైతుల శ్రేయస్సే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తుందని నిడమనూరు మార్కెట్ కమిటీ చైర్మన్ అంకతి సత్యం అన్నారు. ఐకేపీ ఆధ్వర్యంలో సోమవారం ఎర్రబెల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను మార్కెట్ చైర్మన్ అంకతి సత్యం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పించేందుకు ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసిందన్నారు. దళారులకు విక్రయించి నష్టపోకుండా కొనుగోలు కేంద్రాల్లో అమ్ముకొని మద్దతు ధర ఏ గ్రేడ్ రూ.2389,బి గ్రేడ్ రెండో రకం రూ.2369 పొందాలని సూచించారు.ఐకేపీ కొనుగోలు కేంద్రాలకు సన్నరకం వరి పండించిన రైతులకు రూ.500/- బోనస్ ఇస్తున్నామన్నారు .రైతులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా వసతులు కల్పించాలని అధికారులను ఆదేశించారు.ఈకార్యక్రమంలో ఎర్రబెల్లి సర్పంచ్ ఐతగోని మధుగౌడ్ ,ఉప సర్పంచ్ లు కందుకూరి నవీన్, బంటు వారి గూడెం సర్పంచ్ , మాజీ ఎంపిటిసి ముల్క శ్రీనివాస్ రెడ్డి, మాజీ జెడ్పీటిసి నందికొండ రామేశ్వరి మట్టారెడ్డి, కాంగ్రెస్ పార్టీ డెలికేట్ మెంబర్ ముంగి శివమారయ్య, మార్కెట్ డైరెక్టర్ శేఖర్ రెడ్డి , కాంగ్రెస్ నాయకులు మెరుగు శ్రీనివాస్,శిరిగిరి శ్రీనివాస్ రెడ్డి,నాగరాజు , ఏవో ముని కృష్ణ,ఏపిఎం నరహరి,ఏఈవో మహేష్,సిసి సైదులు, ట్యాబ్ ఆపరేటర్ ముడి పవన్ ,వార్డ్ మెంబర్లు, రవి ,జానయ్య, బొంగరాల జానయ్య , రాజశేఖర్ రెడ్డి , మధు , సిద్దనూరు వెంకటేశ్వర్లు ,గ్రామ సెక్రెటరీ బిల్ కలెక్టర్ నరేష్ ,శివరాజ్, వట్టి కోటి శ్రావణ్ కుమార్, పెదమామ లాలయ, పెదమాము ఉపేందర్, మహేష్ , ఐకెపి సంబంధం లీడర్లు, సిబ్బంది రైతులు,తదితరులు పేర్కొన్నారు.




# కె.వి.ఆర్ హెల్పింగ్ హాండ్స్ ఆధ్వర్యంలో చలివేంద్రం ప్రారంభం

**ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించిన తహసీల్దార్**

మర్రిగూడ, ఏప్రిల్ 13(ప్రజాజ్యోతి ): కె.వి.ఆర్ హెల్పింగ్ హాండ్స్ అధినేత రాజపేట తండా సర్పంచ్ కొడాల వెంకటరెడ్డి మర్రిగూడ చౌరస్తాలో చలివేంద్రంను ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మర్రిగూడ తహసీల్దార్ జక్కర్తి శ్రీనివాసులు హాజరై ప్రారంభించారు. సందర్భంగా తహసిల్దార్ మాట్లాడుతూ ఇలాంటి సేవా కార్యక్రమాలు చేయడం అభినందనీయమని కొనియాడారు.



కె.వి.ఆర్ హెల్పింగ్ హాండ్స్ ఆధ్వర్యంలో గత కొద్ది సంవత్సరాల నుండి బస్టాండ్, చౌరస్తా,మండల కేంద్రంలోని వివిధ ప్రభుత్వ కార్యాలయాల వద్ద చలివేంద్రాలను ఏర్పాటు చేస్తున్నారు.కరోనా టైంలో నిరుపేదలకు నిత్యవసర సరుకులు కూడా పంపిణీ చేశారు.ఇలాంటి సేవా కార్యక్రమాలు ప్రజలకు చేయడం సంతోషంగా ఉందని కోడాల వెంకట్ రెడ్డి అన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు భద్రత అవగాహన సదస్సు

పెన్ పహాడ్ ఏప్రిల్ 13(ప్రజా జ్యోతి):

మండల పరిధిలోని వివిధ గ్రామాలలో ఎస్సై కస్తాల గోపికృష్ణ ఆధ్వర్యంలో వివిధ గ్రామాల గ్రామ పోలీసు అధికారులచే రోడ్డు భద్రత అవగాహన మహోత్సవం కమిటీలు ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ లో భాగంగా రోడ్డు ప్రమాదాల నివారణే లక్ష్యంగా మన రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'అరైవ్ అలైవ్' అవగాహన రోడ్డు భద్రత వారోత్సవాలు. నిర్వహించడం జరిగింది . అలాగే గ్రామస్థాయి రోడ్డు భద్రత కమిటీ ఏర్పాటు చేసుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఆప్కారి ఎక్సైజ్ పోలీసు శాఖలతో పాటు వివిధ గ్రామాల సర్పంచులు , పంచాయతీ కార్యదర్శులు, అంగన్వాడీ టీచర్స్ ఆశా వర్కర్లు, వివిధ గ్రామాల గ్రామ పాలకమండలి వారు మాట్లాడుతూ రోడ్డు భద్రత అనేది కేవలం ప్రభుత్వ విధానం మాత్రమే కాదు, ప్రతి పౌరుడి ప్రాణాలను కాపాడే సామూహిక బాధ్యత అన్నారు దేశంలో అనారోగ్యం కంటే రోడ్డు ప్రమాదాల వల్లే ఎక్కువ మంది ప్రాణాలు కోల్పోవడం అత్యంత బాధాకరం అనీ గణాంకాల ప్రకారం తెలంగాణలో రోజుకు సగటున 18 నుండి 20 మంది ప్రమాదాల్లో మరణిస్తున్నారు, అందులో 60 శాతం మంది యువతే ఉండటం దురదృష్టకరం అన్నారు, గోల్డెన్ అవర్: ప్రమాదం జరిగిన మొదటి గంటలో బాధితులను ఆదుకోవడంపై ప్రజలకు ప్రత్యేక అవగాహన కల్పించాలి అన్నారు.ఈ కార్యక్రమానికి గ్రామసర్పంచ్ వార్డు సభ్యులు,పంచాయితీ కార్యదర్శి,అంగన్వాడి టీచర్, ఏఎన్ఎం లు ఆశావర్కర్ లు గ్రామప్రజలు యువత పాల్గొన్నారు.



# విద్యుత్ షాక్‌తో రెండు పాడి గేదెలు మృతి


**పెన్ పహాడ్, ఏప్రిల్ 13(ప్రజా జ్యోతి)**

మండలంలోని దూపహాడ్ గ్రామంలో సోమవారం విద్యుత్ షాక్ తగిలి రెండు పాడి గేదెలు అక్కడికక్కడే మృతి చెందాయి. గ్రామానికి చెందిన రైతు దొంగరి మురళయ్య తన పాడి గేదెలను మేపడానికి తీసుకువెళ్తుండగా,దొంగరి భద్రయ్య పొలం వద్ద ఈ ప్రమాదం సంభవించింది. అక్కడ ప్రమాదవశాత్తు విద్యుత్ తీగలు తగలడంతో గేదెలు విద్యుత్ ఘాతానికి గురయ్యాయి. కళ్లముందే పాలిచ్చే గేదెలు ప్రాణాలు కోల్పోవడంతో రైతు మురళయ్య కన్నీరుమున్నీరయ్యారు.మృతి చెందిన గేదల విలువ సుమారు రెండు లక్షల రూపాయల పైనే ఉంటుందని బాధితుడు వాపోయాడు. ప్రభుత్వం, విద్యుత్ శాఖ అధికారులు స్పందించి, తమను ఆదుకోవాలని బాధిత రైతు వేడుకుంటున్నారు.



# పట్టుదలతో సత్తా చాటిన వర్షిత


చింతలపాలెం, ఏప్రిల్ 13 (ప్రజా జ్యోతి): చింతలపాలెం మండల కేంద్రానికి చెందిన బోరెడ్డి రామిరెడ్డి కుమార్తె వర్షిత రెడ్డి ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం ఫలితాల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచింది. ఎంపీసీ విభాగంలో మొత్తం 470 మార్కులకు గాను 468 మార్కులు సాధించి తెలంగాణ రాష్ట్రంలో స్టేట్ టాప్ ర్యాంక్ సాధించింది. ప్రస్తుతం కోదాడలోని హైదరాబాద్ జూనియర్ కాలేజీలో చదువుతున్న వర్షిత, తన కృషి, పట్టుదలతో గ్రామీణ విద్యార్థులకు ఆదర్శంగా నిలిచింది. సాధారణ రైతు కుటుంబంలో జన్మించిన ఆమె, కష్టపడి చదివి రాష్ట్ర స్థాయిలో అగ్రస్థానంలో నిలవడం విశేషంగా నిలిచింది. తన విజయంపై స్పందించిన వర్షిత రెడ్డి తల్లిదండ్రుల ప్రోత్సాహం, గురువుల మార్గదర్శకత్వం వల్లే ఈ విజయాన్ని సాధించగలిగానని తెలిపింది. గ్రామ ప్రజలు, బంధువులు, ఉపాధ్యాయులు వర్షితను అభినందిస్తూ, భవిష్యత్తులో మరింత ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు.



# వాహనదారులు ప్రతి ఒక్కరూ తప్పనిసరి హెల్మెట్ ధరించాలి

**నిడమనూరు, ఏప్రిల్ 13,(ప్రజాజ్యోతి):**

వాహనదారులు ప్రయాణ సమయంలో తప్పకుండా హెల్మెట్ ధరించాలని నిడమనూరు ఎస్ఐ సురేష్ కోరారు.తెలంగాణ ప్రజా ప్రభుత్వం నిర్వహిస్తున్న ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా అరైవ్- ఎలైవ్ నినాదంతో రోడ్డు భద్రత వారోత్సవాలను పురస్కరించుకొని నిడమానూరు మండలంలోని ముకుందాపురం గ్రామ పంచాయతీ సర్పంచ్ సలికంటి పద్మసత్యం అధ్యక్షతన సోమవారం నిర్వహించిన గ్రామ సభలో పాల్గొని మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకున్న 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక భాగంగా సోమవారం 13నుంచి ఏప్రిల్ 18 వరకు భద్రత వారోత్సవాల పై ప్రజలను భాగస్వామ్యం చేసేందుకు కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రహదారి భద్రతపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించడం,అత్యవసరమని తెలిపారు.ప్రతి ఏడాది జరిగే రోడ్డు ప్రమాదాలకు మానవ తప్పిదాలే ప్రధాన కారణమవుతున్నాయని అన్నారు.అతివేగంగా వెళ్లి ప్రాణాలు తీసుకోవద్దని,ప్రతి ఒక్కరు హెల్మెట్ ధరించి ప్రాణాలను కాపాడుకోవాలని సూచించారు.సెల్ డ్రైవింగ్ ముఖ్యమని అన్నారు.అతివేగంతో వెళ్లి ప్రమాద బారిన పడి కుటుంబంలో విషాదం మిగల్చవద్దని సూచించారు.మైనర్లకు వాహనాలు ఇవ్వొద్దని వాహనదారులను కోరారు. ప్రజలందరూ ట్రాఫిక్ నియమాలు పాటించాలన్నారు.ఈ సందర్భంగా గ్రామ



సర్పంచ్ సలికంటి పద్మ సత్యం రహదారి భద్రతపై ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ జంగాల కృష్ణయ్య, ఎంపీడీవో భువనగిరి రమేష్, ఎస్ఐ సురేష్ , ఏపిఎం శ్రీనివాస్,ఏవో ముని కృష్ణపల్లె దవాఖాన డాక్టర్ అరవింద్,ఉప సర్పంచ్ గజ్జి సంతోష్,ఆర్ఐ ,పంచాయతీ కార్యదర్శి, జీపిఒ ,వార్డు సభ్యులు ,అంగన్వాడీ టీచర్లు,ఆశా కార్యకర్తలు ఫీల్డ్ అసిస్టెంట్, మహిళా సంఘాల నాయకులు గ్రామస్తులు,యువజన సంఘాలు, వాహనదారులు, తదితరులు,పాల్గొన్నారు.

# కొనుగోలు కేంద్రాలను సక్రమంగా నిర్వహించాలి

## జిల్లా సివిల్ సప్లై అధికారి ఉప్పల శ్రీధర్ రెడ్డి



**పెన్ పహాడ్ ఏప్రిల్ 13(ప్రజా జ్యోతి):**

ధాన్యం కొనుగోలు కేంద్రాలను నిర్వాహకులు సక్రమంగా నిర్వహించాలని. సూర్యాపేట జిల్లా సివిల్ సప్లై అధికారి , మండల స్పెషల్ ఆఫీసర్ ఉప్పల శ్రీధర్ రెడ్డి అన్నారు, సోమవారం మండల పరిధిలోని అనంతారంలో నారాయణగూడెం పిఏసిఎస్ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఎంపీడీవో జానయ్య తో కలిసి ఆయన ఆకస్మికంగా తనిఖీ చేసినారు.ఈ సందర్భంగా శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ రైతులు తీసుకువచ్చే ధాన్యం వివరాలను క్రమ పద్ధతిలో రిజిస్టర్లు నమోదు చేయాలని వారు సూచించారు. 17% లోపు తేమ ఉన్న ధాన్యానికి వెంటనే కాంటాలు వేయాలని నిర్వాహకులను ఆదేశించినారు. అకాల వర్షాలు పడే అవకాశం ఉన్నందున కల్లాలలో ఉన్న ధాన్యాన్ని త్వరగతిన కాంటాలు పూర్తి చేయాలని సూచించారు. అకాల వర్షాలు పడే అవకాశం ఉన్నందున టార్పాలిన్ పట్టాలు ఏర్పాటు చేయాలని, తాగునీరు, నీడ సౌకర్యం కల్పించాలని, కాంటాలు పూర్తయిన ధాన్యాన్ని వెంటనే రవాణా చేయాలని సూచించారు ఈ కార్యక్రమంలో సి ఈ ఓ సైదులు, పంచాయతీ కార్యదర్శి సోమయ్య, పాల్గొన్నారు.

# వక్రీకరించిన విధి... బిఆర్ఎస్ నాయకుడు మృతి

**పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే భాస్కరరావు**

**మిర్యాలగూడ, ఏప్రిల్ 13,( ప్రజాజ్యోతి ):**



వెంటాడిన విధి.. ప్రాణాలను హరించింది.. తాను నడుపుతున్న ట్రాక్టర్ పై నుండి అదే ట్రాక్టర్ కిందపడి బిఆర్ఎస్ నాయకుడు



ధనావత్ అమ్ము నాయక్ (48) మృతి చెందిన సంఘటన మిర్యాలగూడ మండలం టీక్యాతండా వద్ద జరిగింది. దామరచర్ల మండలం కేజీఆర్ కాలనీకి చెందిన మృతుడు ధాన్యంతో నింపుకున్న ట్రాక్టర్ పై మిర్యాలగూడలో ధాన్యం అమ్మేందుకు వెళుతుండగా మార్గమధ్యంలో టీక్యాతండా వద్ద గోతిలో పడి కుదుపు రావటంతో డ్రైవర్ సీట్ లో నుంచి ఎగిరి ట్రాక్టర్ టైర్ కింద పడ్డాడు.దీంతో శరీర భాగాలు ఛిద్రమై,తీవ్ర గాయాల పాలయ్యాడు. గమనించిన స్థానికులు చికిత్స నిమిత్తం మిర్యాలగూడ ఏరియా ఆసుపత్రికి తరలిస్తుండగా, మార్గమధ్యంలో మృతి చెందినట్లు సమాచారం. మృతునికి భార్య,ఇద్దరు పిల్లలు ఉన్నారు.



మాజీ ఎమ్మెల్యే పరామర్శ :-
సంఘటనపై సమాచారం అందుకున్న మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కరరావు, తనయుడు సిద్ధార్థ లు ప్రభుత్వ ఆసుపత్రికి చేరుకొని మృతదేహాన్ని చూసి ఉద్వేగానికి లోనయ్యారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. వారి కుటుంబానికి పార్టీ అండగా ఉంటుందని భరోసా కల్పించారు. ఆయన వెంట నాయకులు దుర్గంపూడి నారాయణరెడ్డి,కుందూరు వీర కోటి రెడ్డి,కౌన్సిలర్ ఎర్రమళ్ల దినేష్, ప్రకాష్, నాయక్, సురేష్, వినోద్, సచిన్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా న్యూ మిలీనియం స్కూల్ గ్రాడ్యుయేషన్ డే వేడుకలు

సూర్యాపేట జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 13 (ప్రజాజ్యోతి):విద్యార్థులు ఉన్నతమైన లక్ష్యాన్ని ఎంచుకొని ఆ దిశగా కృషి చేయాలని 35 వ వార్డు కౌన్సిలర్ జ్యోతి శ్రీవిద్య కరుణాకర్ అన్నారు. జిల్లా కేంద్రంలోని చర్చ్ కాంపౌండ్ సమీపంలోని న్యూ మిలీనియం స్కూల్ 29వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని సోమవారం రాత్రి గ్రాడ్యుయేషన్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. మారుతున్న కాలానుగుణంగా విద్యతోపాటు అన్ని రంగాల్లో రాణించేలా విద్యార్థులు శ్రమించాలన్నారు. సమయాన్ని వృధా చేయకుండా సెల్ ఫోన్లకు దూరంగా ఉంటూ చదువుపై దృష్టి పెట్టినప్పుడే జీవితానికి సార్థకత చేకూరుతుందని అన్నారు. తల్లిదండ్రులకు, పాఠశాలకు, సమాజానికి గుర్తింపు తెచ్చేలా పాటుపడాలని కోరారు. గ్రాడ్యుకేషన్ డే వేడుకల సందర్భంగా విద్యార్థిని, విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతో అలరించాయి.ఈ కార్యక్రమంలో న్యూ మిలీనియం స్కూల్ కరస్పాండెంట్ బాల్తు లక్ష్మీ శ్రీనివాస్, ప్రిన్సిపాల్ బాలసుందర్, ఉపాధ్యాయులు, ఉపాధ్యాయునిలు, విద్యార్థులు, విద్యార్థినిలు తదితరులు పాల్గొన్నారు.2



# హెల్మెట్ లేకుంటే కార్యాలయంలోకి ప్రవేశం లేదు

## తహసిల్దార్ స్రవంతి



**గరిడేపల్లి,ఏప్రిల్ 13,(ప్రజా జ్యోతి):**

ద్విచక్ర వాహనదారులు ప్రతి ఒక్కరు హెల్మెట్ ధరించాలని గరిడేపల్లి మండల తహసిల్దార్ స్రవంతి కోరారు.రోడ్డు భద్రత ప్రమాదాల నివారణ పై అవగాహన కార్యక్రమంలో సోమవారం ఆమె పాల్గొన్నారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇటీవల మండలంలో జరుగుతున్న రోడ్డు ప్రమాదాలను దృష్టిలో పెట్టుకొని జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ద్విచక్ర వాహన దారులు హెల్మెట్ వాడటం ద్వారా కలిగే ప్రయోజనాలను ఆమె వివరించారు.ఇటీవల జరిగిన ప్రమాదాలలో ద్విచక్ర వాహనదారులు ఎక్కువ ప్రమాదాలకు గురయ్యారని ఆమె ఆందోళన వ్యక్తం చేశారు. ప్రమాదాలను నివారించడంలో సంబంధిత అధికారులతో పాటు ప్రజలు కూడా భాగస్వామ్యులు కావాలని సూచించారు. ఇకనుంచి రెవెన్యూ కార్యాలయానికి ద్విచక్ర వాహనంపై వచ్చే వారందరూ హెల్మెట్ తప్పనిసరి ధరించాలని, హెల్మెట్ లేకుంటే కార్యాలయానికి వచ్చేవారికి లోపలికి అనుమతి ఉండదని ఆమె తెలిపారు.హెల్మెట్ వాడే నిబంధన పాటించని వారికి ప్రభుత్వ సేవలు కూడా అందించబడమని ఆమె హెచ్చరించారు.ప్రజల్లో రోడ్డు భద్రత, ప్రమాదాలను నివారించడంపై అవగాహన పెంపొందించడమే లక్ష్యమని ఆమె తెలిపారు.చిన్న నిర్లక్ష్యం ప్రాణాల మీదికి తెస్తుందని,ప్రతి ఒక్క ద్విచక్ర వాహనదారుడు తన వెనుక తన కుటుంబం ఉందన్న విషయాన్ని గుర్తుంచుకొని బాధ్యతగా హెల్మెట్ ధరించి క్షేమంగా తన ఇంటికి చేరాలని ఆమె ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో గరిడేపల్లి ఎస్సై చలికంటి నరేష్,గ్రామ సర్పంచ్ మేకపోతుల వెంకటమ్మ చంద్రయ్య,పంచాయతీ కార్యదర్శి నాగేశ్వరరావు తో పాటు అంగన్వాడి కార్యకర్తలు,ఉపాధి హామీ సిబ్బంది,ఏఎన్ఎంలు,వివో ఏలు,ఆశా కార్యకర్తలు,పోలీస్ సిబ్బంది,వార్డు సభ్యులు,గ్రామ పెద్దలు,రెవిన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పారదర్శకతతో ఉపాధి పనులు .. ఎంపీడీఓ సరోజ

గరిడేపల్లి,ఏప్రిల్ 13,(ప్రజా జ్యోతి):

ఉపాధి హామీ పథకంలో భాగంగా క్షేత్రస్థాయిలో సాంకేతికతను జోడించి పనుల నిర్వహణలో పారదర్శకత తీసుకురావడమే ప్రభుత్వ లక్ష్యమని మండల పరిషత్ అభివృద్ధి అధికారి సరోజ అన్నారు.సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో 2026-27 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి వర్కింగ్ మేట్స్,ఫీల్డ్ అసిస్టెంట్లకు ప్రత్యేక శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వం కొత్తగా ప్రవేశపెట్టి న ఫేస్ అథెంటికేషన్ యాప్ ద్వారా ఇకపై ప్రతిరోజూ కూలీల హాజరు ను ఫోటోల ద్వారా సేకరించాల్సి ఉంటుందన్నారు.నేషనల్ మొబైల్ మానిటరింగ్ సిస్టమ్ యాప్‌లో హాజరును ఎలా నమోదు చేయాలి,సాంకేతిక సమస్యలు తలెత్తితే ఎలా పరిష్కరించుకోవా లి అనే అంశాలపై ఏపీఓ సురేష్ తో పాటు టెక్నికల్ టీమ్ అవగాహ న కల్పించారు.పారదర్శకత కోసం ప్రతి గ్రామ పంచాయతీ నుండి కొత్తగా వర్కింగ్ మేట్స్‌ను ఎంపిక చేసి,వారికి శిక్షణ అందించారు.

ఉపాధి హామీ కూలీలు ప్రతి ఒక్కరూ పని ప్రదేశంలో ఉండాలని,కొత్త యాప్ ద్వారా ఫోటోలు తీయడం ద్వారా అవినీతికి తావుండదని స్పష్టం చేశారు.ఫీల్డ్ అసిస్టెంట్లు క్షేత్రస్థాయిలో మేట్స్‌కు సహకరిస్తూ పనులు వేగవంతం చేయాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఏపీఓ రాయికింది సురేష్,టెక్నికల్ అసిస్టెంట్లు సురేష్,హారిక,శిరీష, కంప్యూటర్ ఆపరేటర్ పవన్, మండలంలోని ఫీల్డ్ అసిస్టెంట్లు, వర్కింగ్ మేట్స్ పాల్గొన్నారు.



# రోడ్డు నిబంధనలు పాటించి సురక్షితంగా ఉండాలి..!

## -మున్సిపల్ చైర్ పర్సన్ చిలుకూరి సుధా బాలకృష్ణ

**మిర్యాలగూడ, ఏప్రిల్ 13,( ప్రజాజ్యోతి ):**

రోడ్డు భద్రత నిబంధనలు పాటించి ప్రతి ఒక్కరు సురక్షితంగా ఉండాలని మున్సిపల్ చైర్ పర్సన్ చిలుకూరి సుధా బాలకృష్ణ కోరారు.99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా సోమవారం మిర్యాలగూడ లోని 31వ, వార్డు బంగారుగడ్డలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.నల్గొండ జిల్లా పోలీస్ ఆధ్వర్యంలో నిర్వహించిన అర్రైవ్ అలైవ్ -- రోడ్ సేఫ్టీ కాంపెయిన్ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా 2 టౌన్ సీఐ సోమ నర్సయ్య , ఎస్సై రాంబాబు, ట్రాఫిక్ ఎస్సై శ్రీనివాస్ , డీసీసీ జనరల్ సెక్రటరీ చిలుకూరి బాలకృష్ణ , సీనియర్ టీచర్ రవీందర్ రెడ్డి హాజరయ్యారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న అధికారులు ప్రజలకు రోడ్డు భద్రతపై అవగాహన కల్పిస్తూ ట్రాఫిక్ నియమాలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు.ఈ సందర్భంగా





మున్సిపల్ చైర్‌పర్సన్ సుధా మాట్లాడుతూ మద్యం సేవించి వాహనాలు నడపకూడదని, ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటించాలని, ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతపై బాధ్యతగా వ్యవహరించాలని కోరారు.

# రెండో రోజూ సాగర్ డ్యామ్ వద్ద కేంద్ర నిపుణుల బృందం

**అంతర్గత భద్రతపై ఆకస్మిక తనిఖీ**

**ప్రధాన డ్యామ్ గ్యాలరీల్లో క్షేత్రస్థాయి తనిఖీలు**

**లెఫ్ట్ కెనాల్ పరిశీలించిన నిపుణులు**

**డ్యామ్ పటిష్టతపై అధికారులకు కీలక సూచనలు**



నాగార్జున సాగర్,ఏప్రిల్ 13 ప్రజా జ్యోతి

నాగార్జున సాగర్ ప్రాజెక్టు ను కేంద్ర డ్యామ్ సేఫ్టీ ఎక్స్‌పర్ట్ కమిటీ చేపట్టిన పర్యటన రెండో రోజు అత్యంత కీలకంగా సాగింది. కమిటీ చైర్మన్ దేవేంద్ర కుమార్ శర్మ నేతృత్వంలోని నిపుణుల బృందం సోమవారం డ్యామ్ వద్దకు చేరుకుని విస్తృతంగా తనిఖీలు నిర్వహించారు,రెండో రోజు పర్యటనలో భాగంగా నిపుణుల బృందం ప్రధాన డ్యామ్‌లోని గ్యాలరీలను సందర్శించి డ్యామ్ లోతైన అంతర్గత భాగాల్లోకి వెళ్లి గోడల పటిష్టత,నీటి ఊట పరిస్థితిని క్షుణ్ణంగా పరిశీలించారు,ఈ పర్యటన ఉదయం నుంచి సుమారు మూడున్నర గంటల పాటు డ్యామ్ పరిసరాల్లోనే గడిపిన బృందం,మధ్యాహ్నం తమ పర్యటనను ముగించుకున్నారు, అనంతరం లెఫ్ట్ కెనాల్ ప్రాంతాన్ని తనిఖీ చేసి,సాంకేతిక అంశాలపై సంతృప్తి వ్యక్తం చేస్తూనే కొన్ని కీలక సూచనలు చేశారు.ఈ తనిఖీల్లో భాగంగా నాగార్జునసాగర్ ప్రాజెక్టు చీఫ్ ఇంజనీర్ శ్రీనివాస్ రెడ్డి,సూపరింటెంట్ ఇంజనీర్ మల్లికార్జునరావు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సీతారాం,లతో కమిటీ చైర్మన్ సుదీర్ఘంగా చర్చించారు.ఈ కార్యక్రమంలో నాగార్జునసాగర్ ప్రాజెక్ట్ స్పెషల్ ప్రొడక్షన్ ఇన్స్పెక్టర్ శ్రీనివాసరావు,ప్రాజెక్ట్ డి ఈ అశోక్,ఏ ఈ లు కృష్ణయ్య,సత్యనారాయణ ,నరసింహమూర్తి విజయ్ ఉన్నారు.





# గడ్డి మందు తాగి వ్యక్తి మృతి



**అడ్డగూడూరు ఏప్రిల్ 13 (ప్రజా జ్యోతి )**

అడ్డగూడూరు మండలం జానకిపురం గ్రామానికి చెందిన బోనాల పరమేశ్ ం/శీ రాములు ఖస్త్రవ 25 ఎతీం ఝుర్వ .ంషి (మాదిగ)శీషి. ంతీఱజఱఅస్త్ర గత మూడు సంవత్సరాల క్రితం గుండాల మండలం నూనె గూడెం గ్రామానికి చెందిన చైతన్య ం/శీ జంపయ్య ఝుర్వ. చాకలి.అను మహిళను ప్రేమించగ,ఇరువురు వివాహం చేసుకుని జానకిపురం విలేజ్ లోని అతని ఇంటిలో సహజీవనం చేస్తున్నారు , గత మూడు నెలలు క్రితం అదే గ్రామానికి చెందిన బోనాల అశోక్ అను వ్యక్తితో చైతన్య అక్రమ సంబంధం పెట్టుకుంటుందని అనుమానించిన పరమేష్ తేదీ 28/03/2026 ఉదయం 3.00 గంటలకు వలిగొండ మండలంలో నర్సాపురంలో గ్రామంలో గడ్డిమందు తాగినాడు తదనంతరం నార్కట్పల్లి లోని కామినేని హాస్పిటల్ లో చికిత్స పొందుతూ తేదీ 12/04/2026 రాత్రి 7 గంటలకు మరణించినాడు అట్టి వ్యక్తికి పోస్టుమార్టం నిర్వహించి జానకిపురం విలేజ్ లోని అతని స్వగ్రామానికి తీసుకురాగా అతని బంధువులు బోనాల అశోక్ వల్లే పరమేశ్ మరణించినాడని జానకిపురంలోని అశోక్ యొక్క ఇంటిముందు శవాన్ని ఉంచుటకు ప్రయత్నించినారు ప్రస్తుతం ంట్ఖ్ఱశీఅ కంట్రోల్ లో ఉంది.

# సమ్మెపై ఆలోచించండి.. తొందరపడొద్దు: మంత్రి పొన్నం ప్రభాకర్

**హైదరాబాద్,**

తెలంగాణ ఆర్టీసీ కార్మికుల సమ్మెపై మంత్రి పొన్నం ప్రభాకర్( స్పందించారు. రెండు అంశాలపై ప్రభుత్వం కమిటీ వేసిందని తెలిపారు. కమిటీ నుంచి పూర్తి వివరాలు వచ్చిన తర్వాత కార్మికులకు అనుగుణంగా నిర్ణయం తీసుకుంటామని చెప్పారు. ఆర్టీసీ విలీనం, యూనియన్ అంశంపై కమిటీ వేసినట్లు తెలిపారు. మిగతా అంశాలు క్లియర్ చేయడానికి తాము సిద్ధంగా ఉన్నట్లు స్పష్టం చేశారు. ఆర్టీసీ కార్మికులు ఆలోచించాలని.. తొందర పడవద్దని మంత్రి పొన్నం విజ్ఞప్తి చేశారు.సమ్మెకు సిద్ధమవుతున్న ఆర్టీసీ కార్మికులు.. ఈరోజు సాయంత్రం 4 గంటలకు లేబర్ కమిషనర్‌తో చర్చలు జరపాలని నిర్ణయించారు. లేబర్ కమిషనర్ కార్యాలయం వద్దకు భారీగా ఆర్టీసీ కార్మికులు చేరుకోవాలని జేఏసీ పిలుపునిచ్చింది. చర్చల అనంతరం సమ్మె తేదీ ప్రకటించే అవకాశం ఉంది . ప్రభుత్వం తమ డిమాండ్లపై స్పందించకపోతే ఈనెల 20 నుంచి సమ్మెకు వెళ్లాలని ఆర్టీసీ కార్మికులు యోచిస్తున్నట్లు సమాచారం. మార్చి 13న యాజమాన్యానికి ఆర్టీసీ జేఏసీ సమ్మె నోటీసు ఇచ్చిన విషయం తెలిసిందే.

# మహిళా సర్పంచులూ,భర్తల పెత్తనానికి చెక్ పెట్టకపోతే పదవికే గండం!

పాలన మీది, పెత్తనం వారిదా?

రంగారెడ్డి జిల్లా సర్పంచ్ సస్పెన్షన్ ఓ హెచ్చరిక!

కోదాడ నియోజకవర్గం లో 'సర్పంచ్ పతి'

సంస్కృతికి కాలం చెల్లనుందా?

అధికారంలో మీరు,సంతకాల్లో వారు:

అధికారులారా,ఫోన్ సర్పంచ్‌దా? ఆమె భర్తదా?

'సర్పంచ్ పతి' ఫోన్ ఎత్తితే అధికారులకెందుకు అంత భయం? -

భర్తలను నియంత్రించకుంటే పంచాయతీలు 'ఆగమే' -

పెత్తనం వారిది.. బలిపశువు మహిళా సర్పంచ్!

సిస్టం మారాలి,భర్తలతో మాట్లాడే అధికారులపై వేటు వేయాల్సిందే!

జనరల్ సర్పంచులతో లేని ఇబ్బంది..

మహిళా రిజర్వేషన్ తో గెలిచిన భర్తలతోనే!

**కోదాడ రూరల్ ఏప్రిల్ 13( ప్రజాజ్యోతి) :**

ప్రజాస్వామ్యంలో మహిళలకు పెద్దపీట వేస్తూ ప్రభుత్వం కల్పించిన రిజర్వేషన్లు కేవలం కాగితాలకే పరిమితమవుతున్నాయా? ఓట్లు వేసి గెలిపించింది మహిళా నాయకురాళ్లనైతే,గ్రామాల్లో పెత్తనం చెలాయిస్తోంది మాత్రం వారి భర్తలేనా? ప్రస్తుతం రాష్ట్రంలో మారుతున్న రాజకీయ పరిణామాలు, తాజాగా రంగారెడ్డి జిల్లాలో ఓ మహిళా సర్పంచ్‌పై పడిన సస్పెన్షన్ వేటు చూస్తుంటే, కోదాడ మండలంలోని మహిళా సర్పంచులు ఇకనైనా మేల్కోవాల్సిన సమయం వచ్చిందని స్పష్టమవుతోంది.

**రంగారెడ్డి జిల్లా ఘటన – ఒక గుణపాఠం**

గ్రామ పంచాయతీ వ్యవహారాల్లో కొడుకు, కుటుంబ సభ్యుల జోక్యం మితిమీరిపోవడంతో రంగారెడ్డి జిల్లా కలెక్టర్ ఒక మహిళా సర్పంచ్‌ను ఆరు నెలల పాటు సస్పెండ్ చేస్తూ సంచలన నిర్ణయం తీసుకున్నారు. తెలంగాణలో ఈ తరహాలో సస్పెండ్ అయిన తొలి మహిళా సర్పంచ్‌గా ఆమె నిలిచారు. పంచాయతీ రాజ్ చట్టం ప్రకారం, ఎన్నికైన ప్రతినిధి మాత్రమే అధికారాలను చలాయించాలి. కానీ, క్షేత్రస్థాయిలో పరిస్థితి భిన్నంగా ఉంది.

**నియోజకవర్గ వ్యాప్తంగా అదే పరిస్థితి?**

కోదాడ పరిధిలోని పలు గ్రామ పంచాయతీల్లో మహిళలు సర్పంచులుగా ఉన్నప్పటికీ, వారు కేవలం నామమాత్రపు సర్పంచులుగానే కొనసాగుతున్నారనే విమర్శలు ఉన్నాయి. గ్రామ సభల నుంచి కలెక్టరేట్ సమావేశాల వరకు సర్పంచులకు బదులుగా వారి భర్తలే హాజరవుతున్నారు. ప్రభుత్వ నిధుల కేటాయింపు, సివిల్ పనులు, చివరకు పంచాయతీ రికార్డుల నిర్వహణలోనూ 'సర్పంచ్ పతుల' హవా నడుస్తోంది.

**చట్టం ఏం చెబుతోంది?**

2018 పంచాయతీ రాజ్ చట్టం ప్రకారం,మహిళా ప్రతినిధుల స్థానంలో వారి భర్తలు లేదా బంధువులు అధికారిక కార్యక్రమాల్లో పాల్గొనడం చట్టవిరుద్ధం. ఎవరైనా ఫిర్యాదు చేస్తే లేదా విచారణలో జోక్యం నిరూపితమైతే సర్పంచ్ పదవి కోల్పోయే ప్రమాదం ఉంది. నియోజకవర్గ పరిధిలోని మహిళా సర్పంచులు తమ స్వంత గళాన్ని వినిపించాల్సిన అవసరం ఉంది. అభివృద్ధి పనుల్లో చురుగ్గా పాల్గొనడం, అధికారులతో నేరుగా మాట్లాడటం, గ్రామ సమస్యలపై అవగాహన పెంచుకోవడం ద్వారానే మహిళా సాధికారత సాధ్యమవుతుంది. మహిళా సాధికారత గురించి వేదికల మీద ఉపన్యాసాలు దంచే అధికారులు, ఆచరణలోకి వచ్చేసరికి మాత్రం అందుకు విరుద్ధంగా వ్యవహరిస్తున్నారు. కోదాడ మండల పరిధిలోని పలు గ్రామాల్లో మహిళా సర్పంచులు ఉన్నప్పటికీ, ప్రభుత్వ అధికారులు సైతం వారితో మాట్లాడటానికి బదులు వారి భర్తలతోనే వ్యవహారాలు నడపడం ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది.జిల్లా ఘటనను ఉదాహరణగా తీసుకుని, కోదాడ మండల అధికారులు కూడా ఇకపై భర్తల పెత్తనంపై నిఘా పెట్టే అవకాశం ఉంది.

**అధికారుల తప్పిదం లేదా?**

నియమ నిబంధనల ప్రకారం గ్రామ పంచాయతీకి సంబంధించి ఏ చిన్న పని ఉన్నా, సమాచారం ఇవ్వాలన్నా సర్పంచ్‌కే చెప్పాలి. కానీ, క్షేత్రస్థాయిలో పరిస్థితి చూస్తుంటే,పంచాయతీ కార్యదర్శుల నుంచి పైస్థాయి అధికారుల వరకు అందరూ సర్పంచ్ భర్తలకు ఫోన్లు చేయడం, వారితోనే సమీక్షలు నిర్వహించడం పరిపాటిగా మారింది. దీనివల్ల మహిళా సర్పంచులు కేవలం ఇంట్లోని వంటగదికి లేదా ఆఫీసులో సంతకాలు పెట్టడానికే పరిమితం అవుతున్నారు.

**కలెక్టర్ల ఆదేశాలు బేఖాతరు:**

గతంలో అనేకమంది కలెక్టర్లు "మహిళా సర్పంచుల భర్తలను కార్యాలయాలకు రానివ్వద్దు, వారితో ఫోన్లో మాట్లాడొద్దు" అని కఠిన ఆదేశాలు జారీ చేశారు. కానీ కోదాడ మండలంలో ఈ ఆదేశాలు బుట్టదాఖలవుతున్నాయి. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి, అధికారులు కేవలం ఎన్నికైన మహిళా ప్రతినిధులతోనే అధికారిక చర్చలు జరిపేలా చూడాలి.మహిళా సర్పంచులకు శిక్షణ ఇచ్చి వారు సొంతంగా పాలన సాగించేలా ప్రోత్సహించాల్సిన అధికారులే, వారి భర్తలతో "మంతనాలు" జరపడం మానుకోవాలి. లేదంటే మహిళా రిజర్వేషన్లు కేవలం రికార్డులకే పరిమితమై, గ్రామాల్లో 'పరోక్ష పాలన' రాజ్యమేలుతుంది.

**అధికారుల మౌనం,వారికి వరం:**

నిజానికి, ఒక మహిళా ప్రతినిధికి ఫోన్ చేసినప్పుడు ఆమె భర్త ఫోన్ ఎత్తితే మేడం తో మాట్లాడాలి అని చెప్పాల్సిన కనీస బాధ్యత అధికారులపై ఉంది. కానీ, కోదాడ మండలంలో పరిస్థితి అందుకు భిన్నంగా ఉంది. సర్పంచ్ భర్తలే ఫోన్లు ఎత్తడం, అధికారులకు ఆదేశాలు ఇవ్వడం, నిధులపై చర్చించడం సర్వసాధారణమైపోయింది. అధికారుల ఈ అలసత్వం వల్ల 'సర్పంచ్ పతులు' తామే అసలైన సర్పంచులమని భ్రమిస్తున్నారు. అధికారులపై ఒత్తిడి తెస్తూ పనులు చక్కబెట్టుకుంటున్నారు. ముఖ్యంగా కోదాడ మండలంలోని ఒక గ్రామ పంచాయతీ సర్పంచి భర్తకు చట్టంపై అవగాహన లేక భర్త జోక్యం వల్ల గ్రామాల్లో రాజకీయ ముఠా తగాదాలు పెరుగుతున్నాయి. మహిళా సర్పంచులకు తెలియకుండానే భర్తలు తీసుకునే నిర్ణయాలు గ్రామాభివృద్ధిని కుంటుపరుస్తున్నాయి. రికార్డుల్లో ఒకరు.. క్షేత్రస్థాయిలో మరొకరు అన్నట్లుగా సాగుతున్న ఈ 'ద్వంద్వ పాలన' వల్ల సామాన్య ప్రజలు తమ సమస్యలను ఎవరికి చెప్పుకోవాలో తెలియక ఇబ్బందులు పడుతున్నారు.

**కఠిన చర్యలు తీసుకోవాల్సిందే:**

సర్పంచ్ భర్తలను నియంత్రించడంలో విఫలమవుతున్న అధికారులపై ఉన్నతాధికారులు కఠిన చర్యలు తీసుకోవాలి. ఎవరైనా అధికారి సర్పంచ్ భర్తతో అధికారిక వ్యవహారాలు నడిపినట్లు రుజువైతే వారిని విధుల్లోంచి తొలగించాలి లేదా క్రమశిక్షణా చర్యలు చేపట్టాలి. అప్పుడే ఈ వ్యవస్థలో మార్పు వస్తుంది.ఓట్లు వేసిన ప్రజలకు జవాబుదారీగా ఉండాల్సింది ఎన్నికైన మహిళా సర్పంచ్ మాత్రమే. కానీ భర్తల పెత్తనానికి తలొగ్గి అధికారులు ఫోన్లలో మంతనాలు జరపడం వల్ల ప్రజాస్వామ్యం అపహాస్యమవుతోంది. రంగారెడ్డి జిల్లా కలెక్టర్




తీసుకున్న నిర్ణయం స్ఫూర్తితో, కోదాడ మండలంలో కూడా భర్తల పెత్తనానికి చెక్ పెట్టకపోతే రేపు మహిళా సర్పంచుల పదవులు ఊడటమే కాకుండా, పంచాయతీల భవిష్యత్తు అంధకారమవుతుంది.

**ఆదర్శం ఉత్తమ్ కుమార్ రెడ్డి, పద్మావతి దంపతులు:**

రాజకీయాల్లో అధికారం ఎలా ఉండాలో మన ప్రాంత నాయకులైన ఉత్తమ్ కుమార్ రెడ్డి, పద్మావతి రెడ్డి దంపతులను చూసి నేర్చుకోవాలని పలువురు సూచిస్తున్నారు. ప్రస్తుతం భర్త ఎమ్మెల్యేగా, మంత్రిగా,భార్య ఎమ్మెల్యేగా బాధ్యతలు నిర్వహించినా, ఒకరి అధికార పరిధిలోకి మరొకరు ఎప్పుడూ రాలేదు. కోదాడ నియోజకవర్గ అభివృద్ధి పనులను పద్మావతి రెడ్డి స్వయంగా పర్యవేస్తున్నారు తప్ప, ఉత్తమ్ ఎప్పుడూ ఆమె నిర్ణయాల్లో జోక్యం చేసుకోలేదు. రాష్ట్ర స్థాయిలోనే ఇంతటి రాజకీయ పరిణతి, క్రమశిక్షణను పాటించిన నాయకులను చూసైనా గ్రామాల్లోని భర్తలు మారుతారా? లేదా? అన్నది ఇప్పుడు ప్రశ్నార్థకంగా మారింది.

**భర్తలకు హెచ్చరిక:**

భర్తలను నియంత్రించకపోతే గ్రామ పంచాయతీలు 'ఆగమై'పోయే ప్రమాదం ఉంది. చట్టంపై అవగాహన లేని వారి జోక్యం వల్ల గ్రామాల్లో ముఠా తగాదాలు పెరుగుతున్నాయి. ఇకనైనా ఉన్నతాధికారులు స్పందించి, కేవలం మహిళా ప్రతినిధులతోనే వ్యవహారాలు నడిపేలా కింది స్థాయి అధికారులపై నిఘా పెట్టాలి